ల్యాప్‌టాప్ వితరణ



నవతెలంగాణ-చండూర్

చండూర్ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన యువకుడు యలవర్తి మహేష్ తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. తన అక్కకు వినికిడి లోపం, తన తల్లి కూలీ పనులు చేస్తూ ఇద్దరి పిల్లలను పెంచి పెద్ద చేసింది. మహేష్ ఇంటర్ చదువుతు ఆర్థిక ఇబ్బదులతో ఫీజు కట్టలేక ఇంటర్ ఆపేసాడు. కానీ తన తల్లిని చూసుకోవాలని ఏదైనా పని చెయ్యాలని చూస్తున్న మహేష్‌కి ఫోన్ ద్వారా పెళ్లి, బర్త్‌డే విషెస్ చేసే ఎడిటింగ్ నేర్చుకున్నాడు. కానీ ఫోన్ సరిగ్గా పనిచెయ్యాక లాప్ టాప్ కొనే ఆర్థిక స్థోమత లేక దాతల సాయం కోసం చూస్తున్నాడు. దీంతో చండూర్ మండలానికి చెందిన కూరపాటి పరమేష్‌కి మిత్రుడు నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఈదుల కిరణ్ ముదిరాజ్ ప్రతిభ మ్యూజిక్ సీఈఓని సంప్రదించగా సానుకూలంగా స్పందించి తన దగ్గర ఉన్న 20 వేల లాప్ టాప్‌ని మహేష్‌కి వితరణ చేశారు. తన కుటుంబాన్ని ఆదుకున్న ఈదుల కిరణ్ ముధిరాజ్‌కి రుణపడి ఉంట్టానని తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శనివారం | సెప్టెంబర్ 02, 2023 | www.navatelangana.com

మహిళలకు అండగా ఐద్వా

•పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఎక్కడైతే మహిళలకు అన్యాయం జరుగుతుందో అక్కడ మహిళలకు ఐద్వా ముందుండి అండగా నిలుస్తుందని ఐద్వా నల్లగొండ పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి తెలిపారు. శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని అబ్బాసియా కాలనీలో ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ మహిళలకు అండగా ఉంటూ ఈ సభ్యత్వం పేరుతో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు నిష్రత్ ఉన్నీసా, జానకమ్మ, నర్సమ్మ సుజాత, సుగుణమ్మ, లక్ష్మమ్మ, లికిత, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణలో 'షీ' టీమ్స్

•అడుగడునా నిఘా కళ్లతో పర్యవేక్షణ •ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం •ఆగస్టులో 23 ఫిర్యాదులకు పరిష్కారం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిన తర్వాత మహిళల రక్షణకు పెద్ద పీట వేయాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ ఆలోచన, ఆశయాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తూ మహిళల రక్షణలో యావత్ భారత దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగంలో నిలిపాయి షీ టీమ్స్ పోలీస్ బృందాలు. రాష్ట్ర వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి. నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్‌శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయి. ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా ఒక ఎఫ్ఐఆర్, 27 పెట్టి కేసులు, నమోదయ్యాయి. 52 అవగాహన కార్యక్రమాల ఏర్పాటు. 33 మందికి కౌన్సిలింగ్, పదిమందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 23 ఫిర్యాదులను పరిష్కరించారు.

ముందుగా తెలియపరిస్తే సమస్యలు రావు

ఎస్పీ అపూర్వరావు



మైనర్ బాలికలపై,మహిళలపై లైంగిక వేదిపులు జరుగుతున్నా మొదటగానే తెలియ పరిస్తే బాధితులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. బాధితులు సమస్యలు చెప్పకుంటే సమస్య పరిష్కారం కాదు. ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పాలి. అలాగే సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలి. సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలి. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని సూచించారు.



సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు..

మహిళల సమస్యలపై పిర్యాదు చేయడానికి నల్లగొండ జిల్లా షీ టీం నెంబర్ 8712670235, జిల్లా ఎస్పీ అపూర్వరావు 8712670200, అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే.ప్రసాద్‌రావు 8712670201, ఆర్. గోపి ఐ ఆఫ్ పోలీస్ షీ టీమ్స్ 8712670201 నెంబర్లకు నేరుగా పిర్యాదు చేయవచ్చు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలి

•మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాకపోతే మెడలు వంచాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి మండలంలోని జప్తి వీరప్ప గూడెం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలనీ, వచ్చే ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, కోటిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పేలపోలు శ్రీనివాస్, చిరుమల్ల బిక్షం, ఉన్నం వెంకటేశ్వర్లు, పార్టీ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు, గ్రామా రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మీనయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

•సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-కేతెపల్లి



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు లక్కపాక మీనయ్య(94) మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో శుక్రవారం మీనయ్య అనారోగ్యంతో మృతి చెందారు. అతని ఇంటికి వెళ్లి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకుల పుట్టినిల్లుగా చెప్పుకునే తుంగతుర్తిలో మంచి కమ్యూనిస్టుగా మీనయ్య పని చేశారని, కడవరకు కమ్యూనిస్టుగా ఉండడమే కాకుండా తన కుమారుడు కూడా కమ్యూనిస్టు కార్యకర్తగా నిలబెట్టడంలో కీలకపాత్రవహించి, పార్టీ అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, జిట్ట నగేష్, మర్రి వెంకటయ్య, లూర్దు మారయ్య, కే.శోభన్, ఆదిమళ్ళ సుధీర్, చేవగోని నాగయ్య, ధన్ రాజు, కోటేశ్, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

విద్యారంగాన్ని కాపాడాలి

•ఎస్ఎఫ్ఐ డివిజన్ మహాసభలో డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక పద్మశాలి భవనంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ 40వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే పాఠ్యాంశాలను అంశాలను తొలగించి మతతత్వం నూరిపోసే విధంగా ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ప్రయివేట్ విద్యా రంగాలను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులు చదువుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. అందరికీ సమాన విద్య అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో బలమైన విద్యార్థి పోరాటాల నిర్వహించాలని సూచించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.



ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అంజద్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, నాయకులు జగన్ నాయక్, వధుద్ సుమన్, వీరన్న, వంశీ, శ్రవణ్, చంటి, తరుణ్, రవి, సంపత్, ఆకాష్, ప్రసన్న, నగపుష్ప, అనిల్, వినయ్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

•సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని మిర్యాలగూడ మండలంలోని యాద్గారిపల్లి గ్రామపంచాయతీ ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపులో భాగంగా నేటి నుండి నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో నిత్యావసరవస్తులు ధరలు విపరీతంగా పెరిగి, సామాన్యునికి అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. పాలకులు జోక్యం చేసుకొని ధరలు తగ్గించి జనాలకు నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉంచాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.



ప్రభుత్వ పథకాలు అన్ని టీఆర్ఎస్ కార్యకర్తలకు అందుతున్నాయని, నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వాల విధానాలను గుర్తేరిగి ప్రజలు చైతన్యవంతులై రానున్న ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, మండల నాయకులు బిక్షం, రవి, సీతారాములు, రామాచారి, నరేష్, నిర్మల, సైదులు తదితరులు పాల్గొన్నారు.

దోమల బారి నుండి కాపాడాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో జానయ్యకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చివరిగా కురిసిన ఆకాల వర్షానికి పారిశుద్ధం ఎక్కడి కక్కడ పెరుకపోయినట్లు చెప్పారు. దింతో దోమలు పెరిగాయి. దోమ కాటుకు గుర్తై ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారని తెలిపారు. అధికార యంత్రాంగం తక్షణమే అన్ని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టి దోమలను, వ్యాదులను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపానాయక్ ,దయానంద్ ఎర్రనాయక్, కోటిరెడ్డి, బాల సైదులు, ఖాజా మొహిదీన్ గోపి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం మండల కేంద్రంలో శుక్రవారం ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్‌లపై సంచార ప్రదర్శన వాహనం వద్ద రెవెన్యూ అర్ఐ సైదులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు, రాసికపు శ్రీనివాస్, కసిరెడ్డి బాలసైదిరెడ్డి, వేముల సైదులు, మామిడాల పెద రాములు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ గ్రామీణ క్రీడా పథకం కింద మిర్యాలగూడ మండలానికి తెలంగాణ క్రీడా ప్రాంగణాల సామాగ్రి శుక్రవారం చేరుకుంది. డీసీఎం వ్యాన్‌లో వచ్చిన క్రీడ సామాగ్రిని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పరిశీలించారు. క్రికెట్ కిట్‌లోని సామాగ్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్, కబడ్డీ, టేన్నికాయిట్‌కు సంభందించిన ఒకొక్క రకం క్రీడ కిట్ గ్రామాల్లోని క్రీడ మైదానానికి అంద జేయగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టీ.వీరారెడ్డి ఉన్నారు.

ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంపు

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్‌లో చేరేందుకు ప్రభుత్వం మరోసారి గడువును పెంచినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త, ప్రిన్సిపల్ గంధం మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 21లోపు ప్రవేశాలు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతినిచ్చినట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు ప్రవేశాలను పొందాలని సూచించారు. పూర్తి వివరాలకు అధ్యయన కేంద్రం సహాయ సమన్వయకర్త ఎస్.శ్రీనివాస్ 9160389007 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు పూనుకోవాలి

•ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అంతర్వాణి ప్రేరణగా సామాజిక స్పృహ కలిగి నిత్య విద్యార్థులై మహత్తరమైన నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థుల అడుగులు పడాలని బీటెక్ నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి సూచించారు. నూతనంగా ఎంజీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసెట్ కౌన్సిలింగ్ ద్వారా కొత్తగా చేరిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ మాట్లాడుతూ అత్యుత్తమమైన సదుపాయాలను ఇంజనీరింగ్ కళాశాలలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ కోర్సులు, సదుపాయాలు వివరించారు. అనంతరం అధ్యాపకులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరిచయం చేసుకున్నారు. తరువాత కళశాల గ్రంథాలయం, ల్యాబ్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ డైరెక్టర్, పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కొతా శ్రీదేవి, డాక్టర్ చిట్యాల విజయకుమార్, శంకర్‌రావు, శివశంకర్, అశ్విని నాగరాజు, శ్రీనివాసరెడ్డి , అవినాష్, స్వర్ణలత, రాజేశ్వరి, రామచంద్రుడు, అఫ్రీన్, శ్రీనివాస్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలి

•పెండింగ్ క్లెయిమ్స్‌ను పరిష్కరించాలి

•చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం 2022లో భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జి చెన్నారం గ్రామ కమిటీ బొల్లం సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక శాఖ మంత్రి మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటారు సైకిళ్ళు ఇస్తామని ప్రకటించి నేటికీ సంవత్సరం కావస్తున్న ఒక్క మోటార్ సైకిల్ కూడా ఇవ్వకపోవడం కార్మికుల పట్ల వారి కపట ప్రేమకు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వెంటనే మోటార్ సైకిల్ పంపిణీకి సంబంధించిన విధివిధానాలను రూపొందించి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదాలు, సహజ మరణాలు, పెళ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించాలని కోరారు. కొత్తగా తీసుకువచ్చిన తంబు సిస్టం వలన కార్మికులు పని చేసి చేసి చేతి వేళ్లపైన గీతలు అరిగిపోయి తంబులు రాకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఆలోచించి ఐరిస్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈనెల 5వ తేదీన హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలే సత్యనారాయణ, యూనియన్ గ్రామ కార్యదర్శి గన్నెబోయిన వెంకన్న, కట్ట అంజయ్య, జి. రామలింగయ్య, ఉప్పునూతల లక్ష్మణ్, ఉప్పునూతల శ్రీను, గన్నెబోయిన సత్తయ్య మేడబోయిన చిన్న శంకరయ్య, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో...



తిప్పర్తిలో...

రాష్ట్ర ప్రభుత్వం 2022లో భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన చలో లేబర్ ఆఫీస్ హైదరాబాద్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక...

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు మెర్సు బిక్షం, బోల్లెద్దు నాగయ్య, కోశాధికారి పల్లె జానయ్య, ఉపాధ్యక్షులు దారమళ్ళ సైదులు, కత్తుల సైదులు, శ్యాంసుందర్, సహాయ కార్యదర్శులు జానకి రాములు, మనోహర్, జుకిరి రమేష్, గడ్డం ప్రసాద్, కమిటీ సభ్యులు పంగరేక్క శ్రీను, వంగూరి గిరి, వంగూరి సైదులు, సురేందర్, సురేష్, అనిల్, రత్నం, రహమాన్, తదితరులు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు వెంకన్న, సైదులు, సన్ని, జనయ్య, రవీందర్, ఉపేందర్, విజెయ్, చంద్రయ్య, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

•సమ్మె నోటీస్ అందజేసిన టీచర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ

.అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రొండి శ్రీనివాస్ కోరారు. తెలంగాణ అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సీడీపీఓ మమతకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిపిన చర్చల్లో అమలు జరపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10 వరకు నల్ల బ్యాడ్జీలతో సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ నెల 11 నుంచి నిర్వహిక సమ్మెకు దిగుతామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను మూసివేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎండీ.సయాద్, లింగానాయక్, యూనియన్ నాయకులు పార్వతి, ప్రమీల, స్వరాజ్యం, అరుణ, నాగమణి, శారద, విజయ, రషీద, జూలకంటి మల్లేశ్వరి, సుజాత, రాణి, భద్రమ్మ, మంగమ్మ, ఎస్‌కే. సక్రు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడీపీఓ నిర్మలకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలె సత్యనారాయణ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి, ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మి, పకృతాంబ, జ్యోతి, ఇందిరా, రాజేశ్వరి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ కలెక్టరేట్

మునుగోడు : ఈ నెల 11 నుండి అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి టీచర్స్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి అన్నపూర్ణ, నెల్లికంటి అన్నపూర్ణ కోరారు. శుక్రవారం మండలంలోని సీడీపీఓ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించి ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్ వెంకన్నకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమ్మెకు సీపీఐ మండల సమితి పూర్తి మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పారిజాత, లక్ష్మి, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఏఐటీయూసీ గౌర అధ్యక్షులు చాపల శీను, రైతు సంఘం మండల కార్యదర్శి బండమీది యాదయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్లం శివయ్య, కళ్లెం తిరుపతయ్య, కట్ట దశరథ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కరించాలని ఈనెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధవర్యంలో సమ్మెకు వెళ్తున్నట్లు శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీడీపీఓ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, ఉపాధ్యక్షురాలు బీ.మనెమ్మ, సునంద, నాగమణి, రెడ్డిబాయి, పద్మావతి, శాంతి, సాలమ్మ, అలివేలు, కమిలి, జే. వెంకట్రాములు, ఏ. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని చండూరు సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు.శుక్రవారం చండూరు తహసిల్దార్‌కు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కేధారి, నాగమణి, ఆర్.సునీత, జగదీశ్వరి, మంగమ్మ, జ్యోతి, పద్మ, వీ.సునీత, నిర్మల, శోభ, సత్తమ్మ, బీటీ.రమణ, తారక, పార్వతమ్మ, అనంతలక్ష్మి, ఉష, భాగ్యలక్ష్మి, సువాసిని, నాగలక్ష్మి, కలమ్మ, టీ. ధనలక్ష్మి, లక్ష్మమ్మ, బీ.రమణమ్మ, సుజనా తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ 44 వ జిల్లా మహాసభలకు హాలియా ముస్తాబు

నవతెలంగాణ-హాలియా

ఈనెల 2, 3, 4 తేదీలలో హాలియా పట్టణ కేంద్రంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 44వ మహాసభలకు హాలియా పట్టణం వేదిక కానుంది. ప్రపంచ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ డివిజన్ పరిధిలో హాలియా పట్టణ కేంద్రంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమాల వేదిక విద్యార్థి సమస్యలపై నిరంతరం పనిచేస్తూ అనేక ఆటుపొట్లను ఎదుర్కొని 44వ నల్లగొండ జిల్లా మహాసభలకు హాలియా ముస్తాబైంది. ఈ మహాసభలలో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 250మంది విద్యార్థి ప్రతినిధులు హాజరుకానున్నారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలకు రూపొందించనుంది. మెడికల్ కళాశాలను ప్రయోగశాలలను మరింత పరిశోధనలు జరిగేలా ఈ మహాసభలో చర్చించి ఉద్యమ రూపకల్పన చేయనున్నారు. జిల్లాలో సొంత భవనాలు లేక అలమటిస్తున్న విద్యార్థుల సమస్యలపై సర్వేలు నిర్వహించి సొంత భావనలు ఏర్పాటు చేసేలా, అసంపూర్తిగా మిగిలిపోయిన భవనాలను తరిత్వగిన పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరానికి అమల్లోకి తీసుకురావాలని, సంక్షేమ రంగ విద్యా, ప్రొఫెషనల్, యూనివర్సిటీ, విద్యార్థినీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానం ఈ మహాసభలో చేయనున్నారు.



మారయ్యకు సన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి

అర్వపల్లి గ్రామపంచాయతీ స్వీపర్ గా విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ అయిన చిప్పలపల్లి మారయ్యను సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య శనివారం సన్మానించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య మారయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేశారు ఈ



సందర్భంగా సర్పంచ్ సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య మారయ్యను సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు దావుల గోపాల్, సిబ్బంది సాయిని యోగానందం, దేవరకొండ నరసయ్య, వినయ్, రేణుక పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-చివ్వెంల



మండలపరిధిలోని వల్లభాపురం గ్రామంలో శుక్రవారంమత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల అధికారిగా ఎస్‌కె.బడేసాహెబ్, సహాయ ఎన్నికల అధికారిగా పల్లెటి ఆనంద్, ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికలలో అధ్యక్షులుగా ఊరడి రాములు, ఉపాధ్యక్షులుగా అమ్మటి వెంకన్న, కార్యదర్శులుగా గుండుయాదగిరి, డైరెక్టర్లుగా గోనెల లక్ష్మయ్య,దాసరి నాగరాజు, నాశబోయిన సుధాకర్, గుడిసెఎల్లయ్య, దర్గపోయినశంకర్, పోతురాజు జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, సింగారపు కోటయ్య, కుంభంలింగయ్య, పర్వతం తిరుపతయ్య ,బైరు రవీందర్, మల్లెబోయిన నారాయణ,బైరు వీరబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు గుడిసె భిక్షం,గుండు సైదులు, యాట నాగయ్య,పోతురాజు రామయ్య, అమ్మటి రామచంద్రు,నాశబోయినసైదులు, నాశబోయినవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లకు మోక్షమెప్పుడో..?

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

దేవుడు వరం ఇచ్చిన పూజారి కనికరించలేదు అన్నట్టుగా ఉంది. ఆత్మకూర్ (ఎస్) మండలంలోని ఏపూరు, తుమ్మల పెన్‌పహాడ్ గ్రామాల పేదల పరిస్థితి.ఇళ్లులేని పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తున్నామని, గత ప్రభుత్వాలు సరైన పద్ధతులలో పేదల ఇండ్లు నిర్మాణం చేపట్టలేదని చెప్పిన ప్రభుత్వం 8 ఏండ్లవుతున్నా డబుల్‌బెడ్రూం ఇళ్ల లబ్దిదారులను గుర్తించలేదు.ఏపూరు గ్రామంలో 62 ఇళ్లు, తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో 50 ఇళ్లను ప్రభుత్వం నిర్మించింది.ఇళ్లు నిర్మించి ఏండ్లు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యం,పాలకుల వైఫల్యం మూలంగా లబ్దిదారుల ఎంపిక చేసి గృహప్రవేశాలు చేయాల్సి ఉండగా నేటికీ చేయకపోవడంతో తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో పేదలు విసిగి వారి వారి ఇళ్లలోనే నివాసముంటున్నారు.ఈ గ్రామం గుండా నిత్యం స్థానిక మంత్రి, కలెక్టర్, ఉన్నతాధికారులు తిరుగుతున్నప్పటికీ ఆ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించాలనే ఆలోచన రాకపోవడం గమనార్హం. మరోపక్క మంత్రి జగదీశ్‌రెడ్డి దత్తత గ్రామమైన ఏపూరు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం ఏడాది కింద సర్వే చేశారు. కానీ నేటికీ లబ్దిదారులను గుర్తించలేదు.మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాలు లేవనే పేరుతో అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నేటికీ గృహప్రవేశాలను చేపట్టకపోవడం మూలంగా అవి అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరిగతిన ప్రారంభం చేయకపోతే



శిథిలావస్థలోకి చేరే ప్రమాదం ఉంది.వెంటనే అధికారులు ఏపూరు, తుమ్మలపెన్‌పహాడ్ గ్రామాలలో 'డబుల్' ఇళ్లను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని ఇరుగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సొంతిండ్లు లేదు
రేసు రామనర్సమ్మ -ఒంటరి మహిళ



నేను ఒంటరి మహిళను, వికలాంగురాలిని.ఇప్పటివరకు సొంతిండ్లు లేదు. గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లో నాకు ఇండ్లు మంజూరు చేయాలి.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే ప్రారంభించాలి.
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



తుమ్మలపెన్‌పహాడ్, ఏపూరు గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే ప్రారంభించాలి.పేదల ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే ప్రారంభించకపోవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు.వెంటనే అధికారులు డబుల్‌బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలి.

ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నా
వీరబోయిన మల్లయ్య-ఏపూరు గ్రామం



నేడు వికలాంగున్ని పూరి గుడిసెలో నివాసం ఉంటున్నా కొద్దిపాటి వర్ష మొచ్చినా ఇళ్లంతా కురుస్తుంది.వెంటనే డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి.

రైతులకు పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట



జన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి భూస్వాముల భూములు కొనుగోలు చేసిన రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 న నూతనకల్ తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మూరగండ్ల లక్ష్మయ్య,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో సెప్టెంబర్ 6న జరిగే మహాధర్నా కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు.నూతనకల్, మద్దిరాల మండలాల్లోని జన్నారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి భూస్వాముల వద్ద కొనుగోలు చేసిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు.సీలింగ్‌యాక్టు పూర్వం జన్నారెడ్డి భూస్వాముల పట్టా భూములు తాతలు, తండ్రులు నాడు కొనుగోలు చేసి నేటి వరకు కాస్తు,కబ్జాలలో ఉండి సేద్యం చేసుకుంటున్నా రైతులకు నేటి వరకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు.ఈ భూములను కొనుగోలు చేసుకున్న రైతులు అత్యధికులు ఎస్సీ,ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద రైతులు ఉన్నారన్నారు. రైతులందరికీ కలిసి కోర్టుకు వెళ్లడం మూలంగా అర్హులను గుర్తించి పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని కోర్టు చెప్పినప్పటికీ రెవెన్యూ అధికారులు నేటికీ పట్టా పాసు పుస్తకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఇంతకాలం నుండి రైతులకు పట్టా పాస్ పుస్తకం ఇవ్వకపోవడం మూలంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతుసంఘం జిల్లా నాయకులు తోట్ల ప్రభాకర్,కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిన్నపంగ నర్సయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ములకలపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అనలాగ్ ఆస్ట్రోనాట్ సైన్స్‌పై అవగాహన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

అంతరిక్షయానం వెళ్లే వారికి ఇచ్చే శిక్షణ గురించి స్థానిక ఎండీఆర్ పాఠశాలలో శనివారం అనలాగ్‌ఆస్ట్రోనాట్ ఆకుల మోహన్‌సాయి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అంతరిక్షయాన శిక్షణకు 6గురు ఎంపికయ్యారని భారతదేశం నుండి తాను ఎంపికయ్యాయని తెలిపారు.కొద్దిరోజులుగా చంద్రయాన్-3 విజయం సాధించినందుకు దేశంలోని మేధావులు, ప్రజలు, శాస్త్రవేత్తలు, వివిధ రాజకీయ రంగాల నాయకులు ఎంతో సంతోషిస్తున్నారనితెలిపారు.అందులో భాగంగానే తాను ఆస్ట్రోనాట్ ప్రయాణాన్ని ఏ విధంగా మొదలుపెట్టాడో పేర్కొన్నారు.అంతరిక్ష ప్రయాణానికి ఎంపికైన వారికి శిక్షణను ఏ విధంగా ఇస్త్రారో విద్యార్థులకు తెలిపారు.భవిష్యత్‌లో తాను సాధించాల్సిన లక్ష్యాల గురించి వివరించారు.అంతరిక్ష ప్రయాణం వల్ల కలిగే లాభాలను ప్రయోజనాలను చెప్పారు.దానివల్ల మనం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఏ విధంగా విజయాన్ని సాధించవచ్చు.. దేశానికి కావాల్సిన ప్రయోజనాలను ఏ విధంగా సాధించవచ్చు తెలియజేశారు.అంతరిక్ష పరిశోధన శిక్షణకు ఎంపికైనందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు.తాను ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించానన్నారు.ఎందరో మేధావులను తీర్చిదిద్దిన ఈ పాఠశాల యాజమాన్యానికి,ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ 40 ఏండ్ల కింద తాము పాఠశాలను స్థాపించామని, తమ విద్యాసంస్థలో చదువుకున్న విద్యార్థులు కలెక్టర్లుగాను,డాక్టర్లు గాను ,శాస్త్రవేత్తలుగాను, రాజకీయ నాయకులుగాను, వివిధ రంగాలలో ఉన్నతమైన ఉద్యోగాలలో కొనసాగుతున్నారన్నారు.ఇది తమకెంతో సంతోషం కలిగించిందన్నారు.పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు వివిధ విషయాలలో జ్ఞానాన్ని పెంపొందించే అవగాహనా కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతరిక్ష శిక్షణకు ఎంపికైన ఆకుల మోహనసాయి తమ పాఠశాలలో చదువుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.ఆకుల సాయి భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఇది మా విద్యా సంస్థకు గర్వకారణమన్నారు.ఏవో నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి పాఠశాల స్థాయి నుండి వాటి సాధన కోసం కృషి చేయాలన్నారు.అనంతరం ఆకుల మోహన్‌సాయి తల్లిదండ్రులు శ్రీనివాస్ నాగజ్యోతి, మేనమామ కడియాల రామకృష్ణను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- పార్టీని దెబ్బకొట్టాలని చూస్తే ఊరుకోం
- యాదవుల ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

యాదవులను సీఎం కేసీఆర్ గుర్తించి ఎన్నో విధాలుగా వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన యాదవుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.రూ.100 కోట్లు ఇచ్చినా ఇవ్వని రాజ్యసభ సభ్యుడి పదవిని ఒక ఛాయ్ ఖర్చు లేకుండా సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో తనకు ఇచ్చారని గుర్తు చేశారు.జిల్లా కేంద్రంలో మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి చేతులమీదుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడంతో పాటు మరో రూ.50 కోట్లు అదనంగా జిల్లా కేంద్రానికి తెచ్చుకున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మిషన్ భగీరథ మంచినీరందించడమే కాకుండా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నమని తెలిపారు.జిల్లాలో ఒక బీసీ బిడ్డకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్, జెడ్పీ వైస్‌చైర్మెన్, ఒక జనరల్ స్థానంలో ఎస్సీ మహిళను మున్సిపల్‌చైర్‌పర్సన్‌గా నియమించిన ఘనత మంత్రికే దక్కిందన్నారుదే.అలాగే మన యాదవ బిడ్డ వట్టెజానయ్య యాదవ్‌కు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నియమించామన్నారు. తనకు ప్రాణహాని ఉందన్న సమయంలో సైతం మంత్రి అతనికి గన్‌మెన్ కూడా ఇచ్చారని పేర్కొన్నారు.మునుగోడులో రాజగోపాల్‌రెడ్డిని ఓడించాడని, జానారెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డిలను గెలవనియట్లేదనే కోపంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఇక్కడ ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని



విమర్శించారు.బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్రలో జానయ్యయాదవ్ ఇరుక్కున్నాడని తెలిపారు.బీఆర్ఎస్‌లో ఉంటూ పార్టీని దెబ్బ కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.రానున్న ఎన్నికల్లో కూడా వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 12 స్థానాలు గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు.ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.మాయమాటలు చెప్పేవాళ్లను నమ్మకుండా మంత్రి సహకారంతో యాదవులు కలిసికట్టుగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్,ఎంపీపీ మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, లింగమంతుల స్వామి పెద్దగట్టు చైర్మెన్ కోడిసైదులు, జటంగి వెంకటేశ్వర్లు, చౌడయ్యయాదవ్, గొద్దేటిసైదులు, కడారి సతీష్‌యాదవ్, మట్టరాజు యాదవ్, మద్ది శ్రీనివాస్‌యాదవ్, మండాది కృష్ణ, ఆయా మండలాల యాదవ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జానయ్య బాధితులలో తుంగతుర్తివాసులు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ బాధితుల్లో తుంగతుర్తి మండలానికి చెందిన దాదాపు 50 మందికి పైగా ఉన్నామని, తాము కొనుగోలు చేసిన ప్లాట్లలో జానయ్య అనుచరులు బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల జిల్లా కేంద్రంలో కలెక్టర్‌తో పాటు ఆర్డీవోకు తమకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము 2006 సంవత్సరంలో సూర్యాపేటలోని గాంధీ నగర్ వద్ద జానయ్య ఇంటి ముందు గ్రామపంచాయతీ పర్మిషన్‌తో జానయ్యతో పాటు మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన మామిడి శ్రీను కలిసి వెంచర్ ఏర్పాటు చేశారన్నారు.ఈ వెంచర్‌లో తుంగతుర్తి,



గానుబండ,తూర్పుగూడెం, బండరామారం తదితర గ్రామాలకు చెందిన పలువురు ప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు తెలిపారు.భవిష్యత్‌లో తమ పిల్లల పెళ్లిళ్లకు అవసరం వస్తుందని భావించి కొనుగోలు చేశామన్నారు. వెంచర్ విక్రయదారులు 364/ఆ సర్వే నెంబర్‌తో తమ ప్లాట్లను, హద్దురాళ్లను చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు.వాస్తవంగా అట్టి వెంచర్ 415 సర్వే నెంబర్‌లో ఉందన్నారు.దీంతో తాము మోసపోయామంటూ గ్రహించి డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన ప్లాట్లను తమను మోసం చేశారని అధికారుల ముందు వాపోయారు.ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తాము కొనుగోలు చేసిన ప్లాట్లను తమకు ఇప్పించే విధంగా అధికారులు చూడాలని బాధితులు కోరుతున్నారు.

ప్రభుత్వాస్పత్రులకు మహర్దశ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రులకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఇప్పటికే కోదాడ 30 పడకల ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం, పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ప్రభుత్వ వైద్యశాల స్థాయిని పెంచాలని కొంతకాలంగా పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారన్నారు.అనేకమంది ఎమ్మెల్యేగా పనిచేసిన వారు ప్రజల డిమాండ్‌ను పట్టించుకోలేదన్నారు.కాగా ప్రజల డిమాండ్‌ను ఛాలెంజ్‌గా తీసుకున్న తాను ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశానన్నారు.కాగా స్పందించిన సీఎం, ఆరోగ్య శాఖ మంత్రి పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంజూరు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కు కోదాడ పట్టణ ప్రజలు రుణపడి ఉన్నారన్నారు.

సాగర్ నీటితో చెరువులను నింపాలి

నవతెలంగాణ-పాలకవీడు

సాగర్ ఎడమ కాలువకు నీటిని వదిలి, చెరువులు కుంటలను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని, యూరియా కొరత లేకుండా చూడాలని మండల కేంద్రంలో తెలుగుదేశం డిమాండ్ చేసింది.శుక్రవారం ఆ పార్టీ జిల్లా నాయకుడు ఇంజమూరు వెంకటయ్య మాట్లాడారు.సాగర్ ఆయకట్టులో రైతులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని, బోరు బావులు అడుగంటి పోతున్నాయని, 15 రోజులపాటు సాగర్ ఎడమ కాలువకు నీటిని వదిలి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతన్నలు బోరు బావుల ఆధారంతో అరకొరగా చేసిన వ్యవసాయం ఎండిపోతుంటే ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. వాతావరణ అననుకూల పరిస్థితులు, ఎండల తీవ్రత అధికంగా ఉండడం, సాగర్ ఆయకట్టుకు నీళ్ల రాకపోవడం, రైతాంగానికి గుదిబండగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం నెల రోజులుగా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, రోడ్ల మీద ధర్నాలు చేస్తున్నా నీటి విడుదలపై తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కొనకంచి సైదులు, ప్రధాన కార్యదర్శి నెమ్మాది సుందరయ్య, నల్లమేకల యలమంద, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ఆటవస్తువులతో ఆటలు ప్రారంభం

నవతెలంగాణ-మోతె

రత్న సూర్య కుటుంబం ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో స్థానిక ప్రాథమిక పాఠశాలకు విరాళంగా ఇచ్చిన ఆటవస్తులతో శుక్రవారం సర్పంచ్ మెట్టు అలివేరి నారాయణరెడ్డి ఆటలు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆట వస్తువులను పిల్లలకు ఇవ్వడం చాలా అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ గురజాల స్వరూప, ప్రధానోపాధ్యాయులు ఎం. తిరుమలరెడ్డి,ఉపాధ్యాయులు టి.కృష్ణవేణి, మహిళా సంఘం సభ్యులు యానాల శోభారాణి, బొక్క కవిత, కుంట విజయ, కారింగుల సరిత,వెంకటరమణ, కొండల్ పాల్గొన్నారు.

మూడేండ్లలో 300 ఎకరాలు కబ్జా పెట్టిన ఎమ్మెల్యే

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని మూడేండ్లలోనే 300 ఎకరాలు కబ్జా చేసిండని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో ముందస్తుగా ఎన్నికలు వచ్చినా ఇండియా అలయన్స్ గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు.నవంబర్ 30న రాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్ రానున్నదని,70 స్థానాలు గెలిచి కాంగ్రెస్ అధికారం చేపట్టనున్నదని దీమా వ్యక్తం చేశారు.హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా నేనే పోటీ చేస్తున్నానన్నారు.కోదాడలో పద్మావతిరెడ్డి పోటీ చేస్తున్నారని, మేమిద్దరం కూడా 50,000 పైచిలుకు మెజార్టీతో గెలుస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.రానున్న ఎన్నికల్లో మనమే గెలవనున్నామని, వడ్డీతో సహా వడ్డిద్దామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. నూతన ఓటర్ లిస్టులను పరిశీలించాలని, రానున్న 90 రోజులు కీలకమని తెలిపారు.నేటి నుండే అందరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి,పాలకవీడు మండలఅధ్యక్షుడు ఎన్‌వీ.సుబ్బారావు, పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్, కౌన్సిలర్స్ బచ్చలకూరి ప్రకాష్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగ నాగయ్య, మోతీలాల్‌నాయక్ పైడిమర్రి రంగనాథ్,కటికం రమేష్, గుండు రామాంజి గౌడ్, సప్పిడి నాగిరెడ్డి, కట్ట రామారావు,గజ్జల కోటేశ్వరరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

సాగర్ నీటిని వెంటనే విడుదల చేసి ఎండుతున్న వరి పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని కోదాడ-హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై సీపీఐ,కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ(ఎం) అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద బావుల బోర్ల సహాయంతో వారి సేద్యం చేసిన రైతుల పంట పొలాలు నిట్టనిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురవకపోవడంతో ప్రజలకు,పశువులకు నీటి కొరత ఏర్పడిందన్నారు.వీలైనంత త్వరలో సాగర్ నీటిని విడుదల చేయకపోతే సూర్యాపేట జిల్లావ్యాప్తంగా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.రైతులకు కొత్త రుణాలందక, పాత రుణాలు తీరక అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి బోర్లు, బావుల సహాయంతో వరి సేద్యం చేసుకుంటున్నాందున వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి పుల్లారావు,ఎస్‌కె.సోందు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, టీడీపీ మండలఅధ్యక్షులు సాతులూరు గురవయ్య,ఎస్‌కె.సబయలి, కొండ సోమయ్య పాల్గొన్నారు.



అప్పులు చేసి కడుపులు నింపుతున్న కార్మికులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక అప్పులు చేసి విద్యార్థుల కడుపులు నింపుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను విమర్శించారు. శుక్రవారం స్థానిక ఎస్ఎస్సీ క్యాంపు ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన రూ.3 వేల గౌరవ వేతనం కూడా అందని పరిస్థితి ఉందన్నారు.నెలనెలా బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఐకార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 4 న అన్ని మండల కేంద్రాల్లో ఎంఈఓ కార్యాలయాల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్లావుల సూరమ్మ జక్కులనాగమణి, గొల్లగోపు విశాలాక్షి పద్మ పాల్గొన్నారు.



కేవీకే గడ్డిపల్లికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-గరిడేపల్లి

ఐసీఏఆర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్‌మేనేజ్‌మెంట్ 48వ స్థాపన దినోత్సవం సందర్భంగా అరబింద గ్రామీణాభివృద్ధి సంస్థ కేవీకే గడ్డిపల్లికి ఉత్తమ సహకారాన్ని అందించినందుకు ప్రత్యేక గుర్తింపు అవార్డును ఐసీఏఆర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జేసి కత్యాల్ చేతులమీదుగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ అందుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా నారమ్ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో ఏడాదికాలంగా నిర్వహించిన షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కార్యక్రమాల పని తీరును పరిశీలించి కేవీకేకు ఉత్తమ సహకార సంస్థ అవార్డును నారమ్ సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ శ్రీనివాసరావును నేతృత్వంలో ఎంపిక చేయబడి అందుకున్నట్లు తెలిపారు.మూడేండ్ల నుండి నారమ్ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సైంటిస్ట్,షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక చైర్మెన్ డాక్టర్ ఎం. బాలకృష్ణన్‌ల ఆధ్వర్యంలో కెవికె పలు అంశాలపై వృత్తి నైపుణ్యత శిక్షణలు కీలక ఉత్పత్తులు పంపిణీ చేసి రైతుల అభ్యున్నతికి తోడ్పాటును అందించినందుకు గాను ఈ ప్రత్యేక అవార్డు అందుకున్నట్లు బి. లవకుమార్ తెలిపారు. అనంతరం అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మెన్ ఎంఎస్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ఎంపస్నేహాల కేవికే శాస్త్రవేత్తలు సిబ్బంది కృషి రైతుల నుంచి పొందిన సహకారం మీడియా వల్ల ఈ గుర్తింపు పొందినట్లు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి జిల్లావ్యాప్తంగా రైతులకు సేవలను అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ నేరేడుచర్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిలక రాజు పాండు(85) అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందారు.ఆయన పార్థివ దేహంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను ఎర్రజెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు. వారితో పాటు ఆ పార్టీ నాయకులు మర్రి నాగేశ్వరరావు, సుంకర వెంకటేశ్వరరావు, కర్నాటి మురళి ,నందమూరి బాబురావు, అల్వాల శ్రీధర్, జీడిమెట్ల రవి, ఉపసర్పంచ్ ఎల్లబోయిన వెంకటి, జీడిమెట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
శనివారం | సెప్టెంబర్ 02.2023 | www.navatelangana.com

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన నేరెళ్ల కళ్యాణి క్కారింగుల ఆమని, పున్నబోయిన భవాని ,పైసా పూజ, బెదరబోయిన లక్ష్మిలకు కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి లబ్దిదారులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, ఉప సర్పంచ్ అనిత, వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, తోడేటి నరేందర్ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ పోటీలకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

నేషనల్ సైన్స్ సెంటర్ ఢిల్లీ మరియు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం వారు సంయుక్తంగా జాతీయ సైన్స్ సెమినార్-2023 కు జిల్లాస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ సైన్స్ సెమినార్ కు "మిల్లెట్స్ సూపర్ ఫుడ్ ఆర్ ఏ డైట్ ఫాడ్" (చిరుధాన్యాలు-ఒక శక్తి కారక ఆహారము లేదా ఆకర్షక ఆహారం) అనే అంశం మీద ఆరు నిమిషాల సెమినార్ ఇవ్వాల్సి ఉంటుందని ,ఈ సెమినార్ పోటీలను మండల స్థాయిలో ఈ నెల 6వ తేదీ లోపు నిర్వహించి , ఆ మండల స్థాయి విజేత జిల్లా స్థాయిలో పాల్గొనాలనీ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలను ఈ నెల9న జిల్లా కేంద్రంలో నిర్వహించబడునని తెలియజేశారు .మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ నెంబరు 9000989726 ను సంప్రదించాలని కోరారు.

ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పంతంగి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తూ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, పింఛన్లు, ఉచిత విద్య, వైద్యం, గృహలక్ష్మీ, దళిత బంధు, ఇతర సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అమలు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంచుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలన్నీ గ్రామసభల ద్వారా అర్హులైన నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిపిఎం మండల కార్యదర్శి



వలిగొండలో..

గంగాదేవి సైదులు, పంతంగి గ్రామ శాఖ కార్యదర్శి అంతటి అశోక్, శ్రీకాంత్,సిద్ధగోని శ్రీకాంత్,బోయ బాల నరసింహ,బి మధు,బుచ్చిరెడ్డి,కే మల్లయ్య, ఎస్.కె మదర్, సుర్జిత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్

వలిగొండ రూరల్ : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం మండల పరిధిలోని పహిల్వాన్ పురం, టేకుల సోమా రం, దాసిరెడ్డిగూడెం, వర్కట్ పల్లి, సంగెం, గొల్నేపల్లి, సుంకిశాల గ్రామాల్లో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికార బిజెపి ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను విస్మరించడమే కాకుండా, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఈర్ల పెల్లి ముత్యాలు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, కల్యారి కల్యారి రామచందర్, భీమనబోయిన జంగయ్య, శాఖ కార్యదర్శులు మెట్టు రవీందర్ రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, చేగురి నగేష్, కొమ్ము స్వామి, నాయకులు రాగీర్ కృష్ణస్వామి,రేపాక ముత్యాలు,చేగురి నరసింహ,మాడుగుల వెంకటేశం,బందారపు ధనంజయ,పన్నాల పాండు రెడ్డి, కీసరి దామోదర్ రెడ్డి,కేసాని మల్లేశం,ఆకుల మారయ్య, గోగు కిష్టయ్య ,వట్టిపల్లి చంద్రయ్య ,వనగంటి స్వామి , కల్యారి లక్ష్మమ్మ, ఆవుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ , నిత్యావసర ధరలను అదుపులోకి తీసుకురావాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డు



చౌటుప్పల్‌లో..

సింగన్నగూడెంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు,సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కుటున్న పరిస్థితులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, శాఖ కార్యదర్శి చింతల శివ,సభ్యులు మన్నే రమేష్, కడమంచి దేవేందర్, పెదపోల శివ, గంధమల రేణుక, గద్ద శ్యామల, లక్ష్మి, యాదమ్మ,నర్సమ్మ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శ్రీనివాసపురం గొలనుకొండ గ్రామాలలో సిపిఎం పార్టీ చేపట్టిన గ్రామీణ నిరసన కార్యక్రమంలో మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు ..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సంగిరాజు, చౌడబోయిన యాదగిరి ,నాయకులు తీగల వెంకటేష్ ,చిట్యాల సుధాకర్ ,పారు పల్లి సత్తయ్య, ఎల్లయ్య, అయోధ్య ,అబ్బయ్య ,కరుణాకర్ ,మహేందర్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వెంకిర్యాల,మక్తానంతారం గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, అంజయ్య ,నాయకులు సురేష్, భద్రయ్య ,కూనోజు పాండు, పోశెట్టి రాజు ,నరసింహ ,చెరుకు గణేశా, అంజయ్య ,బింగి దశరథ, మద్దెల యాదగిరి,



భువనగిరిలో...

పశులాది సత్తయ్య, ధర్మబోయిన పోశయ్య , శివగోని మల్లయ్య ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆనందిస్తున్న విధానాలను నిరసిస్తూ కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 4న ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యదర్శి మోటి ఎల్లయ్య కుసుమ మధు గ్రామస్తులు ఎర్రబోయిన కిష్టయ్య పిట్టల పెద్దలు, సింహం రెడ్డి , యాదగిరి ,ఐలయ్య, సురేష్, బిక్షపతి, తుమ్మేటి అంజయ్య బిక్షపతి పాల్గొన్నారు.

ఆలేరులో కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా?

- పార్టీ టికెట్ కోసం పెరిగిన పోటీ
- నియోజకవర్గంలో పెరిగిన గ్రూపులు
- గెలుపోటములు ప్రభావితం చేయనున్న సీపీఐ(ఎం), సీపీఐ కమ్యూనిస్టులు పార్టీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం లో ఈసారైనా కాంగ్రెస్ పార్టీకి కలసొచ్చేనా! ఆలేరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం), సీపీఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, జనశక్తి పార్టీల ఓటు బ్యాంకు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపోటములు ప్రభావితం చేస్తాయి. సీపీఐ ఎం, అభ్యర్థి గవ్వల.రామస్వామి తనదైన శైలిలో గత అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గం లోని గ్రామ గ్రామాన ఓటర్లు కలుస్తూ , ఆయ పార్టీల అభ్యర్థులకు చెమటలు పట్టించారు. రాజకీయ విశ్లేషకులు గెలుపోటములు ప్రభావితం చేశారని చెబుతారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పెరిగిన పోటీ

కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ పొందేందుకు ఆలేరు నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థులు దరఖాస్తులు గాంధీభవన్లో అందజేశారు. ఇందులో ఆలేరు మాజీ శాసనసభ్యులు,జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, బంద్రు .శోభారాణి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు, బీర్ల .ఐలయ్య, జనగామ. ఉపేందర్ రెడ్డి, బోరెడ్డి. అయోధ్య రెడ్డి, కల్లూరి. రామచంద్రారెడ్డి, నీలం. పద్మా వెంకటస్వామి, వంచ . వీరారెడ్డి, ధరావత్. శంకర్ నాయక్, ఎంపీపీ, గందమల. అశోక్, కాన్రాజు. వెంకటేశ్వరరాజు, కానుగు. బాలరాజు, కొంతం. మోహన్ రెడ్డి, మూకు. మధుసూదన్ రెడ్డి, గుడిపాటి .మధుసూదన్ రెడ్డి, అడం సంజీవరెడ్డి, ఎల్లంల సంజీవరెడ్డి పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పోటీ మాత్రం టికెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు గట్టిగానే ఐకామాండ్ వద్ద చేస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో పాతుకుపోయిన బీఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోవాల్సి ఉంది. శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూడిద బిక్షమయ్య గౌడ్ పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు బీఆర్ఎస్ కి అనుకూలంగా పనిచేసి ఓటమికి కారణమయ్యారని పలు సందర్భాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ సభ్యులు చర్చించుకుంటూ ఉంటారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంటులో జరిగిన ఎన్నికలలో సహితం బీఆర్ఎస్ పార్లమెంటు సభ్యులు బూర. నర్సయ్య గౌడ్ ఓటమికి పార్టీలో ఉన్న కొందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత పార్లమెంటు సభ్యులు, కోమటిరెడ్డి. వెంకట్రెడ్డి సహకరించారని ఆరోపణలు ఉన్నాయి. నల్లగొండ శాసనసభ్యునిగా పోటీచేసి గెలిచి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రి పదవి చేపట్టిన కోమటిరెడ్డి. వెంకటరెడ్డి,గడచిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో ఎంట్రీ ఇచ్చారు. ఎంపీగా గెలిచారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గల లో మొదట నుండి తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని తయారు చేసుకున్నారు. ఆలేరు శాసన సభ్యునిగా నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు ఆవులు కదుపుతున్నాడనే గుసగుసలు గతంలో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

నియోజకవర్గం లో పోటాపోటీగా తిరుగుతున్న అభ్యర్థులు

కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరిని వరిస్తుందో తెలియదు గానీ నియోజకవర్గంలో ప్రధానంగా ఆలేరు మాజీ శాసనసభ్యులు జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య ప్రజల వద్దకు గట్టిగానే తిరుగుతున్నారు. ప్రత్యక్షంగా కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తను వరిలో ఉన్నానని తమను ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకుంటున్నారు. అనేకసార్లు బీఆర్ఎస్ కు ఛాన్స్ ఇచ్చారని తమకి ఈసారి ఓటేయాలని కోరుతున్నారు.

కమ్యూనిస్టు పార్టీలకు కంచుకోటైన

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గం లో రాజకీయాలకు పెట్టింది పేరు. సీపీఐ(ఎం) , సీపీఐ జాతీయ నేతలు రావి నారాయణరెడ్డి , ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమల దేవి , బొమ్మగాని ధర్మభిక్షం,సూరవరం సుధాకర్ రెడ్డి నాటి నుండి , నేటి వరకు ఆలేరు రాజకీయ ప్రభావం జిల్లా పై ఉంటుంది . ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటాల్లో కమ్యూనిస్టు పార్టీలు ముందున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌకర్యం కొరకు, అధికారులు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సదుద్దేశంతో, ఉమ్మడి నల్లగొండ జిల్లా ని, యాదాద్రి భువనగిరి ,సూర్యాపేట, నల్లగొండ జిల్లాలుగా మార్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలపై భువనగిరి డివిజన్ నుండి మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి,

మాజీ మంత్రి మోత్కుపల్లి ప్రభావం 25 ఏండ్ల పాటు కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ నుండి కురవృద్దుడు, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, చకీలం శ్రీనివాసరావుల ఆదిపత్యం ఉమ్మడి నల్లగొండ జిల్లా పై కొనసాగేది. ప్రస్తుతం విద్యుత్ శాఖ మంత్రి, గుంటకండ్ల. జగదీశ్వర్ రెడ్డి ఆధిపత్యం కొనసాగుతుందనిఆ పార్టీల నాయకులు చర్చించుకుంటున్నారు.

వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధులు

- జెండా ఊపి బస్సును ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

హైదరాబాదులోని హెచ్ఐసీసీలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సమావేశానికి జిల్లాకు చెందిన మున్సిపల్ చైర్మన్లు, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, అధికారులు హాజరయ్యేందుకు వెళుతున్న బస్సును జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సమావేశం శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరుగుతున్నది. కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.



సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యూలరైజ్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఏఎన్ఎంల సమ్మె శుక్రవారం 17వ రోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా కండ్లకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో ఏఎన్ఎంలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శాఖలో రెండవ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 20ఏండ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంల సర్వీసులను పరిగణనలోకి తీసుకోకుండా పరీక్షలు రాయాలని విడుదల చేసిన నోటిఫికేషన్ విధానాన్ని రద్దు చేయాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకురాల్లు దనమ్మ, నాగలక్ష్మి,నాగమణి,చంద్ర,ఇందిరా, శోభ, కవిత, పద్మ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఆలేరు మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోన్ రాజు వెంకటేశ్వరరాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కర్రె అజయ్, కందడి ప్రకాష్ రెడ్డి, కొలనుపాక యువజన అధ్యక్షులు బండపల్లి మహేష్ ,పార్రె రమేష్ నాయకులు చిరబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

కుందారపు అమృతకు నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌కుందారపు క్రిష్ణా చారి సతీమణి కుందారపు అమృత శుక్రవారం అకాల మరణం చెందారు . ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం పరిచి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, అక్కడకి విచ్చేసి వారి పార్థీవ దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో పాటు కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహ చారి, చల్ల గురుకుల రఘుబాబు, కుందారపూ రాజా చారి పాల్గొన్నారు.





పూజ్య మాతాజీ ఏడో వర్థంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలోని పెద్ద పర్వతాపురం సాయిధర్మ ఆశ్రయంలో సాయి దత్త పీఠాధిపతులు స్వామి శ్రీ రామానంద ప్రభుజీ ఆధ్వర్యంలో పూజ్య మాతాజీ ఏడవ వర్థంతిని శుక్రవారం జరుపుకున్నారు. అనంతరం సాయిధామం పాఠశాల విద్యార్థులకు ఉచిత కండ్లద్దాలను, 100 యోగా మ్యాట్లను, ఉపాధ్యాయులకు, ఆశ్రమ సేవకులకు కానుకగా దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్ట్ డాక్టర్ జి చంద్ర రెడ్డి, ట్రస్టు సభ్యులు బుచ్చరెడ్డి , పాఠశాల ఉపాధ్యాయ బృందం, బొమ్మలరామవరం పంచాయతీ రాజ్ సూపరిడెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి , ఆశ్రమ భక్తులు పరిసర గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అరూర్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూరు గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి వెలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీనీ శుక్రవారం ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులుగా గడ్డల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షునిగా రేఖ మచ్చ గిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర సాయి గౌడ్, ఉపాధ్యక్షులు మాటూరు సాయి గౌడ్, వాకిటి దీక్షిత్ రెడ్డి, జినకల రాజు, కొల్లూరు వినోద్, జనరల్ సెక్రెటరీ పోలేపాక మహేష్ ,ననుబాల నవీన్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ బుర్ర శ్రీకర్,కోశాధికారి బోగారం గణేష్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, గౌరవ అధ్యక్షులు వేముల ఎట్టయ్య, ఉపాధ్యక్షులు జినుకల మల్లేష్, బండారం మైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరమేష్, కసిర బోయిన లింగయ్య పాల్గొన్నారు.

పద్మశాలి శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వలిగొండ

హైదరాబాద్ సరూర్ నగర్‌లో ఈ నెల 3న పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పద్మశాలి శంఖారావం వాల్ పోస్టర్ ను మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, గంజి బాల నరసింహ, జెల్ల నరేందర్, కంద గట్ల వెంకటేశం,అయిటి పాముల ప్రభాకర్, సీత శంకర్, ఏల కిష్టయ్య, నాగేశ్వర్, గంజి సత్తయ్య, మిరియాల ఆంజనేయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-భువనగిరి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి పట్టణం జగదేవ్పూర్ రోడ్డులో బచ్చన్ హైస్కూల్ సమీపంలో లారీ ఎదుగురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న మేడిపల్లి ప్రశాంత్ గౌడ్ మృతి చెందాడు. మృతుడు బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బూత్ లెవెల్ బీఆర్ఏలను ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పరిధిలోని, ఎన్నికల సంఘం గుర్తించిన వివిధ రాజకీయ పక్షాలు, ఆలేరు పట్టణ, మండల పరిధిలో 41 పోలింగ్ బూతుల పరిధిలో కొత్త ఓటర్ల నమోదు కొరకు బీఆర్ఏలను నియమించుకోవాలని ఆలేరు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం వివిధ రాజకీయ పక్షాల చెందిన ప్రతినిధులకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల ఓటు హక్కు నమోదుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఫారం 8 ద్వారా ఒక ప్రాంతంలో ఉన్న ఓటును, మరో ప్రాంతంకు బదిలీ చేసుకోవచ్చన్నారు. ఈనెల 2.3తేదీలలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ కొరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు కుండే సంపత్, పతి.వెంకటేష్,రాఘవపురం సర్పంచ్. రాంప్రసాద్, కాంగ్రెస్, బి ఆర్ఎస్ , బీఎస్పీ, బీజేపీ పార్టీకి చెందిన కే.వెంకటేశ్వరరాజు, సంగి. నవీన్,మోతే. వెంకటేష్,పరదే.సంతోష్,కర్రే అజయ్, పర్రె రమేష్, పాల్గొన్నారు.

ఓపీఎస్ విధానాన్ని పునరుద్దరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం ఉన్నతి శిక్షణ కార్యక్రమ భోజన సమయంలో పీఆర్‌టీయు టీఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయ ఛైర్మన్ మోటె సత్తయ్య మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భీమిడి ఉపేందర్‌జీ, శ్రీపతి నర్సయ్య, మండల ప్రధానకార్యదర్శి రేగట్టె రాజిరెడ్డి, పోచంపల్లి మండలకార్యదర్శి నర్సింహారావు, లింగాచారి, మోహన్‌రావు, చంద్రశేఖర్, పల్లె కృష్ణ, నాగమణి, గీతాంజలి, తేజ పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడికి పంపించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

బడీడు పిల్లలను బడికి పంపించాలని సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 17వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి గోపగోని సుజాత జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన ఫర్నీచర్, పిల్లల ఆట వస్తువులతో పాటు మొక్కలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఎమ్‌డి.ఖయ్యుమ్‌పాషా, వెల్తూరి జంగయ్య, గంట శంకర్, ఎమ్‌డి.ఖాసీమ్, గోపగోని సౌమ్య, ఎమ్‌డి.అమీనా, శోభారాణి, టీచర్ కాసోజు సుజాత, ఎఎన్‌ఎం పద్మ ఆశావర్కర్ అనిత, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



సైక్రియాట్రిస్ట్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- భువనగిరి

జిల్లా కేంద్ర ప్రభుత్వా ఆస్పత్రిలో సైక్రియాట్రిస్ట్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో నియామకం చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.మల్లికార్జునరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండి సైక్రియాట్రిస్ట్ అర్హత కోర్స్ సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు ఈనెల 4 నుండి 9వ తేదీలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పనివేళలో దరఖాస్తు సమర్పించాలని కోరారు.

ఎల్‌ఓసీని అందజేసిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రానికి చెందిన బొంగు ముఖేష్ భార్య నాగమణి గుండె ఆపరేషన్ కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శుక్రవారం రూ.లక్ష ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. గుండె ఆపరేషన్ కు అవసరమన్న డబ్బులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి ఇచ్చే బాధ్యతను ఆయన తీసుకున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీకి బొంగు మహేష్ వారి కుటుంబసభ్యులు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో 14 మంది 96 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక ,ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, పల్లె సంతోష్‌గౌడ్ మహేందర్,సిద్ధిరాములు,నరేందర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-మూతనకల్

తాము నివసిస్తున్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాతీయ కీటక వ్యాధి నిర్మూలన కార్యక్రమ అధికారిని డాక్టర్ సాహితీ అన్నారు.శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో డెంగ్యూ వ్యాధికి గురైన రోగుల ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసీహెచ్ నజియా, మండల వైద్యాధికారి ఆశ్రిత, పీహెచ్ఎన్ తారమ్మ, జ్యోతి,రేణుక,రాజేశ్వరి,సరిత, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదులపై పెరుగుతున్న భౌతికదాడులు

- ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట



దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఉత్తరప్రదేశ్ లో రాష్ట్రంలో న్యాయవాదుల చాంబర్లోకి వెళ్లి ప్రత్యర్థులు హత్య చేశారని ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ న్యాయవాదిపై జరిగిన దాడికి వ్యతిరేకంగా న్యాయవాదులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న క్రమంలో న్యాయవాదులపై పోలీసులు లాఠీ చార్జీ చేయడం సరైన విధానం కాదన్నారు. లాఠీచార్జి చేసిన పోలీసు అధికారులపై చట్ట రీత్యా తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

2023-24 వానాకాలం వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో 2023-24 వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్‌లో 3 లక్షల46 వేల ఎకరాలలో రైతులు వరి పంట సాగు చేశారన్నారు.సుమారు 9.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు జిల్లాలో ఐకేపీ ద్వారా 183, పిఏసిఎస్‌ల ద్వారా 113 కేంద్రాలను ఏర్పాటు చేయలని అంచన వేశారు. నవంబర్, డిసెంబర్ నెలలో ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక ప్రకారం సంసిద్ధం కావాలని, గోనే సంచులు, టార్పలిన్ , ధాన్యం శుద్ధి చేసే క్లినింగ్ యాంత్రాలు , ఎలాక్ట్రానిక్ కాంటాలు, అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో కిరణ్ కుమార్, పౌరసరఫరాల డిఎం రాంపతి, వ్యవసాయ అధికారి రామారావు నాయక్, సహకార శాఖ అధికారి శ్రీధర్, డిఎస్‌వో మోహన్ బాబు, మిల్లర్స్ ప్రతినిధి కె. చంద్రశేఖర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



త్యాగాలతో పునీతమైన నేల అన్నారం గ్రామం

- అమరుల స్ఫూర్తితో చురుకైన పాత్ర పోషించాలి
- ధన్యజీవి ధనియాకుల లక్ష్మమ్మ
- ధనియాకుల లక్ష్మమ్మ అంతిమయాత్రలో చెరుపల్లి, జూలకంటి, మల్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అమరవీరుల త్యాగాలతో పునీతమైన గ్రామం అన్నారమని ఎర్రజెండాని నిలబెట్టడం కోసం అనేకమంది అమరులయ్యారని,నాటి అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని ఓ ప్రయివేట్‌ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,పార్టీ సూర్యాపేట డివిజన్ మాజీ కార్యదర్శి ధనియాకుల గురువయ్య సతీమణి ధనియాకుల లక్ష్మమ్మ(78) మృతి చెందింది. ఆమె భౌతికకాయాన్ని వారు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్నారం గ్రామానికి ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు.ఈ గ్రామంలో ధనియాకుల గురువయ్య, శౌర్యాల సైదయ్య, నకరికంటి వెంకటేశ్వర్లు వంటి గొప్ప నాయకులను పార్టీ కోల్పోయిందన్నారు. గ్రామంలో అనేక నిర్బంధాలను, శత్రువుల దాడులను తట్టుకొని నేటికీ ఎర్రజెండా ప్రజల మధ్యన పోరాడుతుండడం అభినందనీయమన్నారు. ధనియాకుల గురువయ్య పాలేరుగా జీవితాన్ని ప్రారంభించి సూర్యాపేట పార్టీ డివిజన్ కార్యదర్శిగా పని చేశారని తెలిపారు.ఆయన భార్య ఆయన ధనియాకుల లక్ష్మమ్మ ఒక పర్యాయం గ్రామ సర్పంచిగా పనిచేసి గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.ఇంటికి వచ్చిన ప్రతి కార్యకర్తకు ఆకలి తీర్చి ఆప్యాయంగా పలకరించేదని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి, మల్లు లక్ష్మీ మాట్లాడారు.అన్నారం గ్రామంలో అమరవీరులు చేసిన త్యాగాలు వృథా కావన్నారు. నేటి రాజకీయాలు కల్పితమైతున్న రోజుల్లో ప్రజలు అర్థం చేసుకొని కమ్యూనిస్టు పార్టీ వైపుతిరిగి రావాలన్నారు. అమరవీరులు కన్న కలలను నిజం చేసేందుకు యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అన్నారం గ్రామంలో శత్రువుల దాడులను తట్టుకొని గ్రామంలో పార్టీని నిర్మించడంలో ధనియాకుల గురవయ్య చేసిన కృషి మరవలేనిదన్నారు.ఆయన చేసిన ప్రతి ఉద్యమంలో లక్ష్మమ్మ నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తపైనా ఉందన్నారు.ఆమె జీవితం మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు.. ఐద్వా మండల కార్యదర్శిగా, డివిజన్ కమిటీ సభ్యురాలిగా చాలాకాలం పనిచేసి మహిళలు స్ఫూర్తిని నింపారని అన్నారు. అన్నారం గ్రామ సర్పంచిగా ఎన్నికై గ్రామంలో రోడ్లు, డ్రయినేజీ, విద్యుత్, వంటి సౌకర్యాలు కల్పించారని గుర్తు చేశారు.అనంతరం గ్రామంలోభారీ స్థాయిలోప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన అమరవీరుల గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ధనియాకుల లక్ష్మమ్మకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు ధనియాకులవెంకటేశ్వర్లు జర్నలిస్టుగా, రెండవ కుమారుడు ధనియాకుల శీను గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు.ధనియాకుల వెంకటేశ్వర్లు కుమారుడు ధనియాకుల శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా,పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేస్తున్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ తూముల భుజంగరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి సతీమణి, మాజీ జెడ్పీటీసీ పటేల్ లావణ్యరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపెల్లి సైదులు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, జిల్లేపల్లి నరసింహారావు, చిన్నపంగ నరసయ్య, మేకనబోయిన సైదమ్మ మద్దెల జ్యోతి, మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, ఎల్గూరి గోవింద్, దేవరం వెంకటరెడ్డి, సిరికొండ శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు అబ్బగాని భిక్షం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, చెరుకు సత్యం, బొమ్మిడి లక్ష్మీనారాయణ, బోళ్ల సోమిరెడ్డి, ఇరుగు వెంకటయ్య, కందగట్ల అనంత ప్రకాష్, సర్పంచ్ ధనియాకుల కోటమ్మ సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాంబాబు,డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక వంశీకృష్ణ, నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మండలి జ్యోతి, రామినేని రామాంజమ్మ, కోటేశ్వరరావు, జడ్పిటిసి మామిడి అనిత, పెరిక సంఘం రాష్ట్ర నాయకులు అంగిరేకుల నాగార్జున, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు మాండ్ర మల్లయ్య యాదవ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నెమ్మాది లక్ష్మి, కొండేటి రాములు, బచ్చలకూరి రాంబాబు, అయితబోయిన సత్యం పాల్గొన్నారు.

నిరాశ మేళా..

- భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు
- పెద్దగా ఆసక్తి చూపని ఐటీ కంపెనీలు
- నిరాశతో వెనుదిరిగిన ఉద్యోగులు
- జాబితాలో లేని ప్రముఖ కంపెనీలు



'పేరు గొప్ప.. ఊరు దిబ్బ' అన్న చందంగా మారింది నల్లగొండ జిల్లాకేంద్రంలో నిర్మించిన ఐటీ హాబ్ ఓపెనింగ్ కానున్న నేపథ్యంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా దాదాపు రూ.95 కోట్లతో నల్లగొండ పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో ఐటీ హాబ్‌ను నిర్మించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన ఐటీ హాబ్‌ను అట్టహాసంగా ఓపెన్ చేసేందుకు అంతా సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలోనే టాస్క్ ఆధ్వర్యంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నిర్వహించిన మెగా జాబ్ మేళా కాస్త తుస్సుమంది. కేవలం అతికొద్ది కంపెనీలకు మాత్రమే మెగా జాబ్ మేళా పరిమితం కావడం.. అందులోనూ చెప్పుకోదగ్గ కంపెనీలు లేకపోవడం.. తదితర కారణాలతో నిరుద్యోగులు నిరాశతో వెనుదిరిగారు.



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఐటీ హాబ్ ఓపెనింగ్ కానున్న నేపథ్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు స్థానిక అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రచారం సైతం ఐటీ సెక్టార్, నిరుద్యోగ యువత, హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి తదితర జిల్లాలకు పాకిపోవడంతో నిరుద్యోగులు మెగా జాబ్‌మేళాకు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో పాటు స్థానిక అధికారులు సైతం మెగా జాబ్‌మేళాకు భారీ ఏర్పాట్లు చేశారు. దాదాపు 10వేల మందికి పైగా నిరుద్యోగ అభ్యర్థులకు భోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పించారు. కానీ అనుహ్యంగా 12వేల మంది వరకు నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు తెలుస్తోంది. గతంలో వరంగల్ జిల్లాలో చేపట్టిన ఐటీ హాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో భారీగా నిరుద్యోగ యువత ఉద్యోగాలను సొంతం చేసుకుంది. దీంతో నల్లగొండ ఐటీ హాబ్ ఓపెనింగ్ నేపథ్యంలో నిర్వహిస్తోన్న జాబ్‌మేళాకు ఇదే రెస్పాన్స్ ఉంటుందని అంతా ఊహించారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కన్పించకపోవడంతో కంగుతిన్నారు.

పెద్దగా రెస్పాండ్ అవ్వని కంపెనీలు..

ఐటీ హాబ్ మెగా జాబ్‌మేళా సందర్భంగా భారీగా ఐటీ కంపెనీలు తరలివస్తాయని నిరుద్యోగ యువతతో పాటు స్థానికులు, అధికారులు భావించారు. కానీ ఎవ్వరూ ఊహించని విధంగా మెగా జాబ్ మేళాకు కేవలం 13 ఐటీ కంపెనీలు మాత్రమే వచ్చాయి. ఇందులో దాదాపు 500 మంది నిరుద్యోగులకు మాత్రమే జాబ్ అవకాశం కల్పించినట్టు సమాచారం. ఒక్కటీ కాదు రెండు కాదు.. ఏకంగా 12వేల మందికి పైగా నిరుద్యోగులు మెగా జాబ్‌మేళాకు వస్తే.. కేవలం 13 కంపెనీలు మాత్రమే ఇందులో పాల్గొనడంతో ఐటీ హాబ్ మెగా జాబ్ మేళా అట్టర్ ఫ్లాఫ్ షోగా మారిందనే అభిప్రాయం లేకపోలేదు. దీనికితోడు ఐటీ హాబ్‌లో సదరు ఐటీ కంపెనీలకు ఇంకా ప్లేస్ అలాట్ కాలేదని తెలుస్తోంది. వాస్తవానికి ఐటీ హాబ్ ఓపెనింగ్‌కు ఇంకా సమయం పట్టనుండడం.. ఐటీ కంపెనీలు ప్లాన్ చేసుకోకపోవడం.. కానీ హడావిడిగా ఓపెన్ చేయాలనే తలంపుతో మెగా జాబ్‌మేళాకు పెద్దగా కంపెనీలు ఆసక్తి చూపలేదు. ప్రస్తుతం నిర్వహించిన జాబ్‌మేళాలో 13 కంపెనీలు పాల్గొంటే.. అందులో రెండు కంపెనీలు పూర్తిగా వర్క్ ఫ్రమ్ హోమ్ కంపెనీలు కాగా, మరికొన్ని కంపెనీలు మార్కెటింగ్, మేనేజ్‌మెంట్, సేల్స్ రంగాలకు చెందినవి ఉండడం గమనార్హం.

పూర్తిస్థాయి కార్యకలాపాలకు సమయం పట్టే అవకాశం..

నల్లగొండ ఐటీ హాబ్‌లో పూర్తిస్థాయి ఐటీ కంపెనీలు వర్క్ ప్రారంభం అయ్యేందుకు ఇంకా చాలా సమయం పట్టనుంది. ప్రస్తుతం ఏ కంపెనీ సైతం అందులో కార్యకలాపాలు ప్రారంభించలేదు. దీంతో జాబ్‌మేళాకు వచ్చిన నిరుద్యోగ అభ్యర్థుల ఎంపికను ఫైనల్ చేయకపోవడం.. రెజ్యూమ్‌లు తీసుకుని కాల్ చేస్తామని తిప్పి పంపడం కొసమెరుపు. అందులోనూ కొన్ని కంపెనీల్లో షిఫ్ట్ పద్ధతి, మార్కెటింగ్, సేల్స్ టార్గెట్ తదితర ఆంక్షలు ఉండడం పట్ల నిరుద్యోగులు వెనక్కి వెళ్లిపోయారు. ఐటీ హాబ్‌తో స్థానిక యువతకు భారీగా ఉద్యోగావకాశాలు వస్తాయని భావిస్తే.. వారి ఆశలన్నీ అడియాసలయ్యాయని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయప్రయాలకోర్చి.. ఇక్కడికి వస్తే.. తీరా చిన్న చిన్న ఐటీ కంపెనీల రాకతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారని చెప్పాలి. ఏదిఏమైనప్పటికీ ఐటీ హాబ్‌ను ఓపెన్ చేస్తే.. అట్టర్ ఫ్లాఫ్ షోగా మిగిలిపోతుందా..? లేక సత్ఫలితాలను ఇస్తుందా..? అన్న దాని కోసం వెయిట్ చేయాల్సిందే.

అన్ని రంగాల్లోనూ మంచి పేరు తేవాలి

అదనపు కలెక్టర్ ఏ.వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాకు అన్ని రంగాలలో మంచి పేరు తేవాలని జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం నూతన కలెక్టరేట్ సముదాయంలో జిల్లా సివిల్ సప్లై కార్యాలయాన్ని డీఎం సివిల్ సప్లై కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఉద్యోగులందరూ మంచిగా పని చేసి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని రాష్ట్రంలోనే జిల్లాకు మంచి పేరు తేవాలని, దానికి అధికారులందరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా సివిల్ సప్లై అధికారి శోభన్‌బాబుని తన చాంబర్ నందు సిటులో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డీఎం సివిల్ సప్లై బి రాముని కూడా తన ఛాంబర్ నందు కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, శ్యామ్, జిల్లా అగ్రికల్చరల్ అధికారి రామారావునాయక్, హార్టికల్చర్ల్ అధికారి శ్రీధర్, డీవైఎస్ఓ వెంకటరెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానందరాణి, డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ, కార్యాలయ ఎ ఓ సుదర్శన్‌రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకే బీఆర్ఎస్‌లోకి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ఆయా పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీస్కుంటున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో మేడిపల్లి భాస్కర్, మడ్డి కృష్ణ, కొండ వెంకన్న, రాచకొండ నాగరాజు, గ్యార రజని, గ్యార రాజు, పందుల శివ, సూరారపు శంకర్ ,సురారాపు, నాగయ్య, గ్యార పరమేష్, చెడుపల్లి శ్రీను, రాచకొండ యాదగిరి, మేడిపల్లి సురేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కట్ట శ్రవణ్, ఉప సర్పంచ్ రాచకొండ సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ భద్రయ్య, ఆలకుంట్ల యాదయ్య, వేములకొండ లింగయ్య, రాచకొండ జానకి రాములు, యదయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

మహాదర్నా జయప్రదం చేయండి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు

నవతెలంగాణ- రామన్నపేట



భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహించే మహాదర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు పిలుపునిచ్చారు. స్థానిక కేజే భవన్‌లో శుక్రవారం మండల కమిటీసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు లక్ష ద్వాచక్ర వాహనాలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. లేబర్ కార్డుల దరఖాస్తుకు వేలిముద్రలు పెట్టాలనే నిబంధనతో సిమెంటు పని చేయడం మూలంగా వేలిముద్రలు పడకపోవడంతో నష్టపోతున్నారన్నారు. నిజమైన కార్మికులు సంక్షేమానికి దూరమవుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాలని లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే మహాదర్నాకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గొరిగె ఆదిమల్లయ్య, రాసాల రమేష్, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, నూకల సైదులు, చెన్నయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గత పాలకుల వల్ల నల్లగొండ సర్వ దరిద్రాలను అనుభవించింది

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- విజయవంతంగా కొనసాగిన జాబ్ మేళా
- 12 వేల మంది అభ్యర్థులు, 14 ఐటీ కంపెనీల ప్రతినిధుల హాజరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గత 20 ఏండ్లుగా నల్లగొండ యువతను మాటలతో మభ్యపెట్టి మోసం చేసిన గత పాలకుల నిర్లక్ష్యపు నీడలో నల్లగొండ సర్వ దరిద్రాలను అనుభవించిందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విమర్శించారు. గత ఎన్నికల్లో కేసీఆర్ భూపాల్‌ను గెలిపిస్తే నల్లగొండ దత్తత తీసుకొని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. దానికనుగుణంగానే ఈనాడు నల్లగొండకు 1300 కోట్ల రూపాయల ఖర్చుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి నల్లగొండను సర్వాంగ సుందరంగా మార్చుతున్నామని తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్‌రోడ్‌లోని లక్ష్మీ గార్డెన్‌లో ఐటీ హబ్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. యువత, విద్యార్థుల కోసం 90 కోట్ల రూపాయల వ్యయంతో నల్లగొండలో ఐటీ టవర్ నిర్మాణం పూర్తి చేసుకుందని, అందుకు సంబంధించిన ఉద్యోగాల కోసం టాస్క్ ద్వారా మెగా జాబ్ మేళా నిర్వహించామని పేర్కొన్నారు. నేడు 14 కంపెనీలు ఒప్పందం చేసుకొని కార్యక్రమాలను ప్రారంభిస్తాయని, సెప్టెంబర్ రెండు లేదా మూడవ వారంలో ఐటీ మంత్రి కేటీఆర్ ఐటీ టవర్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అప్పుడు మరికొన్ని పెద్ద కంపెనీలు వచ్చే అవకాశం ఉన్నాయని తెలిపారు. నల్లగొండ యువత ఇంత పెద్ద ఎత్తున ఈ జాబ్ మేళాకు హాజరు కావడం ఎంతో సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. విడతల వారిగా ఆయా సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, ఐటీ సీఈవో, రాష్ట్ర ఐటీ హబ్ సీఆర్‌వో శ్రీనివాస్, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హ, టాస్క్ డైరెక్టర్ ప్లేస్ మెంట్స్ ప్రదీప్‌రెడ్డి, 14 కంపెనీల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

ఇండ్లు, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రతి ఒక్కరూ తమ ఇండ్లు, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.మల్లికార్జున్‌రావు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 17వ వార్డులో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో, ఇండ్లల్లో, నీరు నిల్వ సంపులు, డ్రమ్ములు, గోళాలను పర్యవేక్షించి నీటిని పారబోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్నట్టయితే వాటి ద్వారా దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ఎక్కువవుతాయన్నారు. ప్రతి శుక్రవారం నీటి ట్యాంకులు, నీటి తొట్లల్లో నీరు తొలగించి, ఫ్రై డే డ్రై డే నిర్వహించి శుభ్రపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, డాక్టర్ ఎం.సుమన్ కల్యాణ్, డాక్టర్ సీహెచ్.కాటంరాజు, డాక్టర్ సత్యనారాయణ, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.లక్ష లోపు రుణం మాఫీ

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



డిసెంబర్ 11, 2018 నాటికి నాటికి ఎవరైతే వ్యవసాయ రుణం పొంది ఉంటారో వారికి రూ. లక్ష లోపు రుణ మాఫీ చేసినట్టు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ పై వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 39,186 రైతులకు రూ. 202 కోట్ల 46 లక్షలు రైతుల ఖాతాలో జమ చేసినట్టు తెలిపారు. కొంత మంది రైతులకు బ్యాంకు ఐఎఫ్ఎస్ సీ కోడు మార్పు వలన , రైతుల రుణ ఖాతాలు మూసివేయడం వల్ల వారికి జమ కాలేదన్నారు. ఆ వివరాలను మండల వ్యవసాయ అధికారులు, బ్యాంకు మేనేజర్లతో కలిసి గుర్తించి రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట రుణం రెన్యువల్ చేసుకున్న వారు 15 సెప్టెంబర్ 2023 వరకు రెన్యువల్ చేయాలని బ్యాంకర్స్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు

ఉచిత లైసెన్స్ మేళాకు అనూహ్య స్పందన,

- గండూరి ప్రీతం జోన జ్ఞాపకార్థంగా మేళా

నవతెలంగాణ-సూర్యాపేట



మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ తనయుడు కీర్తిశేషులు గండూరి ప్రితం జోన జ్ఞాపకార్థం శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉచిత లైసెన్స్ మేళకు స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 ఏండ్లునిండిన మహిళలు, పురుషులకు జోనా ఫౌండేషన్ తరఫున ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ టూ వీలర్ బైక్ , త్రి వీలర్ ,ఫోర్ వీలర్, కారు నడిపేవారికి ప్రితం జోనా వర్ధంతి సందర్భంగా అందిస్తున్నట్లు తెలిపారు. అనేక మంది వాహదారులకు లైసెన్స్ లేక , అనేక ప్రమాదాలకు గురివుతున్న వారిని దృష్టిలో ఉంచుకొని వారికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లు ఇస్తున్నామని తెలిపారు. తదుపరి ఒరిజినల్ లైసెన్స్ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి ఇప్పిస్తామన్నారు.పట్టణంలోని సంతోష్ బాబు చౌరస్తా, కొత్త బస్టాండ్ తో పాటు పలు కూడళ్లలో నిర్వహించిన ఈ లైసెన్స్ మేళా కు వాహనదారులు యువతీ యువకులు అధిక సంఖ్యలో చేరుకొని లైసెన్స్ కోసం రిజిస్ట్రేషన్లు సమర్పించారు. ఈ కార్యక్రమం లో చక్రహరి నాగారాజు, వల్దాస్ జానీ, మోత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ, గుడిసె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: NALGONDA DISTRICT, AT: NIDAMANOOR
O.S.NO. 192 OF 2023

BETWEEN:
SMT N. RATNAMALA AND 2 OTHERS .....PLAINTIFFS
AND
G. VIVEK AND TO WHOM SO EVERY IT MAY CONCERNED .....DEFENDANTS

TO
TO WHOM SO EVERY IT MAY CONCERNED
(ALL CONCERNED)
(THE DEFENDANT NO.2)

Sir,
Whereas the above named Plaintiffs have filed the above suit against the defendants in respect of the suit "A" to "C" schedule properties, seeking the relief of declare them as absolute owners of the suit A to C schedule properties as a legal heirs of Late N. Sreemannarayana and Late N. Visvasantosh. The Hon'ble Court was posted the matter on 26-09-2023 at 10-30 AM. Whereas if any person or persons are have any claim or desire any interest in respect of the suit "A" to "C" schedule properties, and if any person or persons are have any objection for granting the decree of declaration in favour of the Plaintiffs, should be appear before the Hon'ble Court i.e., Junior Civil Judge, Nalgonda District, at Nidamanoor, at 10.30 AM., on 26-09-2023, either in person or through Counsel duly instructed. Otherwise the matter will be heard in your absence and decided ex- parte.

(By order of the Court)

"A" SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of the agriculture land an admeasuring Ac. 2-00 gts in Sy. No. 252/AA, situated at Nidamanoor Village and Mandal, Nalgonda District, and bounded by: **NORTH**: Ramjanali Land, **SOUTH**: Chilumula Chinna Muthaiah Land, **EAST**: Chilumula Chinna Muthaiah Land, **WEST**: Yedavelli Anusuya Land

"B" SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of the agriculture land an admeasuring Ac. 2-20 gts in Sy. No. 359/LU.1, situated at Nidamanoor Village and Mandal, Nalgonda District, and bounded by: **NORTH**: Burga Laxmi Narsaiah Land, **SOUTH**: Part of the Land in S.No. 359, **EAST**: Small canal, **WEST**: Part of the Land in S.No. 359

"C" SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of the agriculture land an admeasuring Ac. 1-06 gts in Sy. No. 374/E.1, situated at Nidamanoor Village and Mandal, Nalgonda District, and bounded by: **NORTH**: Vendors Land, **SOUTH**: Gogula Maisaiah Land, **EAST**: Chakali Pedda Bikshamaiah & Erigineni Guravaiah Land, **WEST**: Canal

M/s. R.BHAVANARISHI
Ch. Arjuna -9908220148
ADVOCATES,
Office: at 1-71/2, Prabhathnagar, Chaitanyapuri, Hyderabad-60.
(COUNSEL FOR THE PLAINTIFFS)

పెరిగిన ఎండల తీవ్రత



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం 5:45 నిమిషాలకు చంద్రుని పోలీ ఉన్న సూర్యుడు వీక్షలకు కనువిందు చేశాడు. శ్రావణ మాసంలో ఇలా సూర్యుడు కనిపించే అవకాశం ఉంటుందని వాతావరణ విశ్లేషకులు చెబుతున్నారు. పగలంతా ఉక్కపోతతో అతలాకుతలమైన ప్రజలు కాంతమయ్యేసరికి చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.గత నాలుగు రోజుల నుండి ఎండాకాలం మాదిరిగా ఉదయం 10 గంటలు దాటిందంటే ఎండ తీవ్రతతో, ఉక్కపోతకు ప్రజలు తలడిల్లుతున్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు ఒక వరం అని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యఅన్నారు. ఆలేరు పురపాలక సంఘంలో శుక్రవారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 12 వార్డులలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ డైరెక్టర్ పి.వెంకటేష్, డి. సంపత్, సురేష్ సత్యనారాయణ పాల్గొన్నారు .

మునుగోడులో కుర్చీకోసం... కుమ్ములాటలు

సొంత పార్టీల్లోనే శత్రువులు

- అసమ్మతితో అధికార పార్టీ ,గ్రూపువిభేదాలతో కాంగ్రెస్ ,కదలికే లేని బీజేపీ



మునుగోడు నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు అంతర్గతంగా మస్తు రాజకీయ కయ్యాలు ఉన్నట్టు ఆయా పార్టీల కార్యకర్తలు అంటున్నారు.ఎప్పుడు ముదిరి పాకాన పడతాయో తెలియని పరిస్థితి నెలకొంది.నివురు గప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి, గ్రూపు విభేదాలు ఎప్పుడు బగ్గుమంటాయో తెలియని పరిస్థితి దాపురించింది.అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ లకు పక్క పార్టీల కంటే సొంత పార్టీలోనే శత్రువులు ఎక్కువయ్యారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

వచ్చే సాధారణ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినే తిరిగి అభ్యర్థిగా ప్రకటించడంతో అంతర్గతంగా అసమ్మతి గళాలు వినిపిస్తున్నాయి. ముందు నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, 2014లో బీఫాం సాధించి గెలుపొందిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మధ్య గ్రూపు విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. సొంత పార్టీలోనే వ్యతిరేకత ఉండడం వల్ల 2018 ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటమి చెందారు. 2018 ఎన్నికల్లో గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ ఎరలో చిక్కుకుని కాంట్రాక్ట్ డబ్బుల కోసంపార్టీకి పదవికి రాజీనామా చేసి ఉపఎన్నికకు కారకుడయ్యారు. ఉప ఎన్నికకు ముందే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి టికెట్ ఇస్తే ఓడించి తీరుతామంటూ ఆయన వ్యతిరేకించినవారు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద బహిరంగ సభ పెట్టి బహిరంగంగా విమర్శలు చేసిన సంగతి పాఠకులకు తెలిసిన సంగతే. ఉప ఎన్నికల్లో బీఫామ్ తెచ్చుకున్న ఆయన కొంతమంది అసమ్మతి వాదులను బుజ్జగించారు.వారి అవసరాలను తీర్చి తన వైపు తిప్పుకోగలిగారు. మరి కొంతమంది బీఆర్ఎస్‌లోనే ఉంటూ వ్యతిరేకంగా పనిచేశారు. ఇంకొంతమంది పార్టీ మారి ఇతర పార్టీలోకి వెళ్లారు. ఉప ఎన్నికల్లో వామపక్షాల పొత్తు ఉండడం వల్ల అసమ్మతివాదులు కలిసి రాకపోయినా 10113 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లోను కూసుకుంట్లనే అభ్యర్థి అని అధిష్టానం ప్రకటించడంతో అసమ్మతివాదులు అంతర్గతంగా వ్యతిరేక వాదం వినిపిస్తున్నారు.ఇటీవల కొంతమంది అసమ్మతివాదులు హైదరాబాదు లోని ఓ హెూటల్ లో సమావేశమై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఓడించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తుంది. దీనికి తోడు వామపక్షాల పొత్తు లేకపోవడం వచ్చే ఎన్నికల్లో కూసుకుంట్ల గెలుపుకు ఇబ్బంది తప్పదనే చర్చ జరుగుతుంది.

కాంగ్రెస్ విషయానికొస్తే...

మునుగోడు నుంచి పోటీ చేసేందుకు పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి, మాజీ ఏఐసీసీ సభ్యులు పాల్వాయి స్రవంతి, పున్న కైలాస్‌నేత దరఖాస్తు చేసుకున్నారు. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించగల శక్తి సామర్థ్యాలు కలిగిన ఆర్థిక సామాజిక అంశాలపై సమగ్ర విచారణ చేశాకే అభ్యర్థుల ఎంపిక చేయనున్నట్లు ఆ పార్టీ అధిష్టానం చెప్తున్నప్పటికీ ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన పాల్వాయి స్రవంతికి కాకుండా కృష్ణారెడ్డికి బీఫామ్ ఇప్పించేందుకు సీనియర్లు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ బీసీ సామాజిక వర్గం అభ్యర్థికి టికెట్ ఇవ్వాలనుకుంటే పున్న కైలాస్ కు ఇస్తారని చర్చ జరుగుతుంది.చలమల కృష్ణారెడ్డి కే టిక్కెట్ ఇప్పించేందుకు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.చలమల కృష్ణారెడ్డి గ్రామం, మండలం కమిటీ నియామకాల్లో తన మనుషులకు పదవులు కట్టబెట్టారని పాల్వాయి స్రవంతి,పున్న కైలాస్ లు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. కృష్ణారెడ్డి దిష్టిబొమ్మల సైతం దగ్ధం చేశారు. చలమల కృష్ణారెడ్డి,పాల్వాయి స్రవంతి గ్రూపులు చెందిన నాయకులు విలేకరుల సమావేశాలు పెట్టి ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. కృష్ణారెడ్డికి టికెట్ ఇస్తే ఓడించి తీరుతామంటూ బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు.అయినా చెలమల కృష్ణారెడ్డి వెనుకడుగు వేయకుండా నియోజకవర్గంలో గత నెల నుండి ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నారు.వామపక్షాలతో కాంగ్రెస్ కు ఎన్నికల పొత్తు కుదిరితే మునుగోడు సీపీఐ కి కేటాయించే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

బీజేపీ విషయానికొస్తే..

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉప ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు.ఓటమిపాలైన రాజగోపాల్ రెడ్డి తిరిగి నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశాలు,సభలు నిర్వహించడంలో పూర్తిగా విఫలం చెందినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.శుభ అశుభ కార్యక్రమాలకు తప్పితే పార్టీ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం లేదని కార్యకర్తల ఆరోపిస్తున్నారు.బిజెపిలో కొనసాగుతారా? కాంగ్రెస్ లోకి వెళ్తారా!బిజెపిలో నే ఉంటే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా?ఎంపీగా పోటీ చేస్తారా!అనే మరో చర్చ జరుగుతుంది. ఈసారి మునుగోడు నుంచి రాజగోపాల్ రెడ్డి భార్య కోమటిరెడ్డి లక్ష్మి పోటీ చేస్తారని ప్రజలు,కార్యకర్తలు ఆయన అభిమానులు చర్చించుకుంటున్నారు.ఇటీవల కోమటిరెడ్డి లక్ష్మి పుట్టినరోజు వేడుకలను మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గల అన్ని మండలాల్లోనూ ఘనంగా చికెన్ భోజనాలు పెట్టి నిర్వహించడం చర్చనీయాంశమైంది.ఆమె వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని చర్చకు బలం చేకూరింది.కోమటిరెడ్డి లక్ష్మి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తారా.. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా..అనే చర్చ జరుగుతూనే ఉంది.ఏదేమైనా వచ్చే సాధారణ ఎన్నికల్లో బీజేపీకి ఉపఎన్నికల్లో వచ్చిన ఓట్లు రావు అని పరిశీలకులు లెక్కలు వేస్తున్నారు.

2, 3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ఓటర్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



18 ఏండ్లు నిండిన వారు, అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏండ్లు నిండబోయేవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఈ నెల 2, 3 తేదీల్లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.. జిల్లాలోని ఓటర్లు స్థానిక బూత్ స్థాయి అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని, ఓటర్స్. ఈసీఐ, గౌట్. ఇన్ వెబ్ సైట్, ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చూసుకొని, పేరు లేని పక్షంలో ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు వివరాలలో సవరణలు అవసరమైతే ఫారం 8 నింపి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా బూత్ లెవల్ అధికారులు ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితా, కొత్తగా నమోదైన పేర్లను చదివి వినిపించాలని ఆదేశించారు. ఏఈ ఆర్ఓ లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని పేర్కొన్నారు.



హోరెత్తనున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం హోరెత్తనున్నది.శుక్రవారం పట్టణంలో వంకాయలపాటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో 100 ఆటోలతో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ చేపట్టిన ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు పలువురు ప్రారంభించారు.ఈ సందర్భంగా వంకాయలపాటి మురళీకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన రావూరి రాజేందర్,వెన్ను సురేష్,ఎన్ఆర్ఐ గుడిపాటి సంతోష్ లు ఎమ్మెల్యే మీద అభిమానంతో ఆయన గెలుపు కోసం ఈ ఆటో ప్రచారం చేపట్టారన్నారు.కోదాడలో బొల్లంమల్లయ్యయాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి భాస్కర్,ముత్తవరపు రమేష్, గంగూరి సంతోష్, సంపేట ఉపేందర్, కుమదన చందర్‌రావు,సాధినేని అప్పారావు,దోడ్డ సురేష్,రషీద్, వలదాసు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


తుంగతుర్తి

- ఆర్డీఓ వీరబ్రహ్మాచారి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో వీరబ్రహ్మాచారి కోరారు.శుక్రవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కు అవగాహనపై మండలకేంద్రంలో నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకుగాను ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అక్టోబర్ 1, 2023 వరకు 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లు ఎవరు ఉన్నా వారికి 18 ఏండ్లు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయించాలన్నారు. ముందుగానే ఓటుహక్కు ఉన్నవారు ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. నేను తప్పక ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందన్నారు.ప్రలోభాలాకు లొంగకుండా ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్లగొండ ఆర్డీఓ ఎన్.రవి తెలిపారు. శుక్రవారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2 వ ఎస్ఎస్ఆర్-2023లో పోయిన శని, ఆదివారాలు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించామని, ఈ శని, ఆది వారాలలో కూడా స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ఉన్నందున ప్రతి బూత్ స్థాయి అధికారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండి ఓటర్ నమోదు ఫారం-6 దరఖాస్తులను ఓటరు జాబితాలోని సవరణలకు సంబంధించిన ఫారం-8 దరఖాస్తులను తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఫామ్ ప్రాసెస్‌లో బీఎల్ ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో నల్లగొండ తహసీల్దార్ శ్రీనివాస్, బూతు లెవల్ సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా శని, ఆదివారాల్లో ఓటర్ల నమోదు ప్రత్యేక ప్రచార కార్యక్రమం జరుగుతుందని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.బూతు స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలో ఉండి ఓటరు నమోదు కోసం చేర్పులు మార్పుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.పర్యవేక్షణ కోసం సూపర్‌వైజర్లను నియమించారన్నారు.క్షేత్రస్థాయిలో బీఎల్వోలు వీరికి వచ్చిన దరఖాస్తులను వాటి వివరాలు సేకరిస్తారన్నారు.18 ఏండ్లు నిండిన యువతి యువకుల కొత్త ఓటర్లగా నమోదు చేయడం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారన్నారు.చనిపోయిన వారిని, డబుల్ ఓటర్లను తొలగిస్తారన్నారు ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లు బూత్‌స్థాయిలో పర్యటిస్తారన్నారు.

జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి

నవతెలంగాణ-మద్దిరాల



ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్‌పై మంత్రి జగదీశ్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలను మానుకోవడంతో పాటు అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని జీఎంపీఎస్ మండల అధ్యక్షులు గుండాల లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో మండల యాదవ సొసైటీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో వట్టె తనకు పోటీగా వస్తున్నారని, మంత్రి అధికార దుర్వినియోగంతో అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఒక్క రోజులోనే వట్టెపై 71 కేసులు పెట్టడం అనేది దేశంలోనే ఎక్కడా జరగలేదన్నారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అమాయక ప్రజలను రెచ్చగొడుతున్న మంత్రిని పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ గౌరవ మండలఅధ్యక్షులు చెవిటి కోమరయ్య,ఉపాధ్యక్షుడు భూతం వీరయ్య, ప్రధానకార్యదర్శి కాడబోయినమల్లయ్య, జిల్లా నాయకులు పచ్చిపాలవెంకన్న, వల్లపు అవిలయ్య, భూతం లింగయ్య, కొమ్ము లింగయ్య, పబ్బతి నర్సయ్య, దేవలింగం,బోర సోమయ్య, సురేష్, అశోక్ మేకల రవి పాల్గొన్నారు.

బీసీల అణచివేత ధోరణి మానుకోవాలి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై అణిచివేత ధోరణి మానుకోవాలని బీసీ యువజన సంఘం బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలను రాష్ట్ర ప్రభుత్వం అణిచివేతకు గురి చేస్తుందన్నారు. గత కొద్ది రోజులుగా సూర్యాపేటలో వట్టే జనయ్య యాదవ్ జిల్లా మంత్రి రకరకాలుగా ఇబ్బందికి గురిచేస్తూ అగ్రవర్ణ అహంకారం చూపిస్తూ అధిక కేసులు నమోదు చేయిస్తూ బీసీ లని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఆయన కుటుంబానికి విద్యుత్ మంచినీటి సరఫరా కూడా నిలిపివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో 115 కేటాయించినప్పటికీ అందులో బీసీలకు కేవలం 22 మాత్రమే ప్రకటించడం బీసీలను అణిచివేయడమేనన్నారు. బీసీలను అణిచివేస్తే మాత్రం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే సూర్యాపేటలో 50వేల మందితో బీసీల సింహగర్జనను ఏర్పాటు చేసి బీసీల దమ్మేందో సూర్యాపేటలో చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్‌గౌడ్, ఆర్లపూడి శీను, మురళియాదవ్, రాయించు నరసింహ, గంగాధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటర్ నమోదు

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారత ఎన్నికల సంఘం ఆదేశాలు అనుసరించి నేడు, రేపు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు, రేపు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరు కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలాని, ఇప్పటికె ఓటరుగా నమోదు అయిన వారు, వారి ఓటరు నమోదు నందు ఏమయినా సవరణలు ఉన్నట్లయితే సంబందిత బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని తెలిపారు. పోలింగ్ బూత్‌లలో నేడు నిర్వహించ నున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంప్‌లు వినియోగించుకోవాలాని పేర్కొన్నారు.



'కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు'

నవతెలంగాణ-కేతెపల్లి

కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ అన్నారు. కేతేపల్లి మండలం చీకటిగూడెం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యారెంటీగా అమలు చేయబోయే పథకాలను, కరపత్రం ఇంటింటికి చేరవేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గడపగడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్ జానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బయ్య ముత్తయ్య యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, చీకటిగూడెం గ్రామ కార్యదర్శి కోట వెంకన్న, ఉపాధ్యక్షుడు గోపయ్య, ఎస్ఎస్‌యూఐ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని ఎస్ఎల్బీసీ, మార్కెట్ రోడ్‌లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ టౌన్ అధ్యక్షుడు చనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, వంటెపాక నక్షత్, నర్సింగ్ మహేష్‌గౌడ్, మొహమ్మద్ జావీద్ పాషా,చనగోని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



అసెంబ్లీ ఎన్నికలలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి పట్టణం నుంచి 50మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, రమావత్ దాస్రు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎలిమినేటి సాయి, అబ్బానబోయిన శ్రీను, కోడిదాల వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గొర్ల పంపిణీలో ఎమ్మెల్యే జోక్యం ఎందుకు..?

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్

నవతెలంగాణ-మునుగోడు

గొర్రెల పంపిణీ చేయడంలో ఎమ్మెల్యేల జోఖ్యం ఎందుకు..? అవినీతిని ప్రోత్సహించడానికేనా ..! అని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ కోసం గ్రామాలలో తీసిన డ్రాలకు విరుద్ధంగా ఎమ్మెల్యేలు సీరియల్ ప్రకారం కాకుండా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని తమ పార్టీ నాయకుల పేర్లు రాసి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పేర్లు పంపిన వారికే గొర్రెలను ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణ చేశారు. ఈ విధానాన్ని వలన గ్రామాలలో అల్లర్లు సృష్టించడం కోసం కలిసి ఉన్న వారందరినీ గ్రూపులుగా చేసే విధంగాఎమ్మెల్యేలు వ్యవహరిస్తు న్నారని, దీన్ని వెంటనే ఎమ్మెల్యేలు ఉపసంహరించు కోవాలని హెచ్చరించారు. గొర్ల కాపరుల కుటుంబాలకు గొర్రెలకు బదులు నగదు బదిలీ చేస్తే ఎలాంటి అవకతవకలు జరగవని తెలిపారు. అనేక సందర్భాల్లో ఆందోళన పోరాటాల నిర్వహించిన ప్రభుత్వం స్పందించక పోవడమంటే మధ్య దళారులను అవినీతిపరులను ప్రోత్సహించడమేననివిమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

చలో హైదరాబాద్ కరపత్రం విడుదల

నవతెలంగాణ-మర్రిగూడ

భవన నిర్మాణ కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ కోరుతూ ఈనెల 5న చేపట్టే హైదరాబాద్‌లోని లేబర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు గ్యార యాదయ్య, బుస రాజు లక్ష్మణ్, పగడాల అంజయ్య, నూకల యాదయ్య, కుందేలు అభిలాష్, కురంపల్లి యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భారత ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసీదే అగ్రస్థానం

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశ ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసి అగ్రస్థానంలో నిలుస్తున్నదని ఎల్ఐసీ సీనియర్ బ్రాంచిమేనేజర్ భానుకుమార్ అన్నారు. శుక్రవారం ఎల్ఐసీ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బ్రాంచి కార్యాలయంలో వారు జ్యోతి ప్రజ్వలన చేసి శుక్రవారం నుండి వారం రోజుల పాటు జరిగే వారోత్సవాలను ప్రారంభించారు.పాలసీదారులకు 67 ఏండ్లుగా నమ్మకమైన సేవలందిస్తూ వారి మన్ననలు పొందిందని గ్రామీణ,పట్టణ ప్రాంతల ప్రజలకు ఇన్సూరెన్స్, పొదుపు ప్రాముఖ్యతను పెంచి దేశ ఆర్థికవ్యవస్థకు చేయూతనిస్తుందని తెలిపారు.ఎల్ఐసీపై ప్రజల్లో పూర్తి నమ్మకం, విశ్వాసం ఉందన్నారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఎంఐ సంజీవయ్య, జ్ఞానప్రకాష్, డీవో మల్లం రమేష్, ఏజెంట్ల యూనియన్ అధ్యక్షులు కె.మోహన్‌రెడ్డి, మల్లేష్,సంస్థ ఉద్యోగుల అధ్యక్షులు విజయశంకర్,సువర్ణరాణి,సంస్థ ఉద్యోగులు, పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

నవతెలంగాణ-కోదాడరూరల్

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని తిరుమల హాస్పిటల్‌లో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో కేసీగుప్తా జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, వాసవి క్లబ్ గవర్నర్ గురుమూర్తి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ప్రమీల శ్రీపతిరెడ్డి, కోశాధికారి సురేష్‌రెడ్డి, పైడిమర్రి వెంకటనారాయణ, డాక్టర్ సందీప్,లక్ష్మీ హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ నాయకులు చేంద్రకల, విద్యావతి, అరుణ, వెంకటమ్మ, కరుణ, ఇర్ఫత్, ప్రసన్న, అనిత, దనమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని మిర్యాలగూడ ఆర్‌డీఓ కార్యాలయం ముందు శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాకు సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సయ్యద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మెన్ కోట శ్రీనివాసరావు, దేవిరెడ్డి శేఖర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, మండల సమితి సభ్యులు వలపట్ల వెంకన్న, ఏఎన్ఎంలు సరళ, నిర్మల, సుమలత, మమత, సైదమ్మ, నజీరుద్దీన్ ఖాన్, శాంతా, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలపై జిల్లా స్థాయి సమీక్ష

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉపాధి హామీ చట్టం, తెలంగాణకు హరితహారం, నూతన పంచాయతీ భవనాల నిర్మాణం , ఆసరా పెన్షన్ ల పై జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి చే జిల్లా స్థాయి సమీక్షా సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. తెలంగాణకు హరితహారం లో భాగంగా జిల్లాకు నిర్దేశించబడిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పరిధిలోని ఇతర శాఖల సమన్వయంతో ఈత మొక్కలు, నీటిపారుదల శాఖ భూములు, ప్రభుత్వ భూములు, ముఖ్యంగా అన్ని పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ రోడ్ల వెంబడి మొక్కలు నాటాలనీ కోరారు. . జిల్లాలో గ్రీన్ కవరేజ్ పెరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని వైకుంఠధామాలు , చెత్త వేరు చేయు కేంద్రాలలో బయో ఫెన్సింగ్ మొక్కల ద్వారా జీవకంచెలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 2115 ఎకరాలలో పండ్లతోటలు పెంచుటకు లక్ష్యం నిర్దేశించబడిందని. ఇందులో ఇప్పటివరకు 1152 ఎకరాలలో రైతులను గుర్తించారు మిగతా 962 ఎకరాలలో ఒక వారంలోగా గుర్తించాలని ఎంపీడీవోలను , ఏపీఓ లను ఆదేశించారు.ఉపాధి హామీ పథకంలో సగటున ప్రతి గ్రామంలో 20 మంది కూలీలకు పనులు కల్పిస్తూ హరితహారం లో మొక్కలు నాటాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చిన బుసిరెడ్డి ఫౌండేషన్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని సుంకిశాల తండాలో తాగునీరు, గృహ అవసరాలకోసం నీటి సమస్య తలెత్తడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. దీంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఆ గ్రామ సర్పంచ్ కెళావత్ జ్యోతి రామకృష్ణ విజ్ఞప్తి మెరకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు బోర్లను వేయించారు. సర్పంచ్‌తో పాటు ఆగ్రామ ప్రజలు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపి వారు చేస్తున్న సేవలను కొనియాడారు.

శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పట్టణంలో ప్రాథమిక పాఠశాల లో ఉన్న వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. చుక్కలు చుక్కలుగా ట్యాంక్ చుట్టూ ట్యాంకు ఊచలు తేలాయి. 2002-05 మధ్యకాలంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఉపరితల జలబాండగారం(వాటర్ ట్యాంకు) దాతల సహకారంతో నిర్మించబడింది. ముంబై కి చెందిన వ్యాపారవేత్తలు , పూనాంచంద్,మధు బేస్, జి. విటల్ దాస్, దోషి, హర్వాద్ భాయ్, శారద భారతి పూనంచంద్ నిర్మాణ పనులకు ఆర్థికంగా సహకరించారు.రాష్ట్ర హోంశాఖ మంత్రి ఎలిమినేటి. మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు సూరవరం. సుధాకర్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మెన్ సిడి. రవికుమార్, శాసనసభ్యులు, మోత్కుపల్లి. నరసింహులు, కలెక్టర్ నీలం. సహాని, మార్కెట్ కమిటీ చైర్మన్ కల్లూరి. బాలరెడ్డి, ఎంపీపీ కొమ్మిరెడ్డి.జనార్దన్ రెడ్డి,జెడ్పిటిసి. మంద లక్ష్మి,సర్పంచ్ అకవరం మోహన్ రావు,ఎంపీటీసీలుగా యేలగల.రామచంద్రయ్య, ఎగిడి. యాదగిరి ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకును ప్రారంభించారు . టాంక్యూ లీకేజీల కారణంగా ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఉపాధ్యాయులు విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

అమరవీరుల స్మారకార్థం అమృత వాటిక

నవతెలంగాణ-కేతపల్లి

దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన అమర వీరుల స్మారకార్థం, దేశ రాజదానిలో అమృత వాటిక ఏర్పాటు చేయాలని భారత్ ప్రధాన మంత్రి మోదీ సంకల్పించారని, అందులో భాగంగానే ఆజాది అమృత్ మహోత్సవం ఉత్సవాలను ఘనంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని బీజేపీ ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఉదయం భారత ప్రభుత్వం పిలుపు మేరకు నేను పుట్టిన నేల నన్ను కన్న దేశం అనే కార్యక్రమం కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో గడ్డం వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయిత గోని అనితాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక వికాసానికి క్రీడలు అవసరం

నవతెలంగాణ-వేములపల్లి

విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు అవసరమని ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడల పట్ల ఆసక్తిని పెంచి శారీరక మానసిక వికాసాన్ని పెంచుటకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాత స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధని, మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, మండల స్థాయి క్రీడల కన్వీనర్ స్థానిక ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, మండల నోడల్ అధికారి ఎం.మంగళ, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

10 న బీసీల సింహ గర్జన సభ

నవతెలంగాణ-చండూరు

ఈ నెల 10న హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించే బీసీల సింహగర్జన సభను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అతిథి గృహంలో బీసీ సింహ గర్జన పోసర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఇంటికో మనిషి,ఊరుకో బండి కట్టుకొని బీసీల రాజకీయ సత్తను, ఐక్యతను చాటి చెబుతూ బీసీల సింహ గర్జన సభతో అగ్రకులాల వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని రెడ్డి గూడెం లోని 9వ వార్డు లో కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ వార్డు కౌన్సిలర్ మోర్తాల. సునీత రమణారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు మోర్తల రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, రెవెన్యూ విభాగం నుండి భాస్కర్, లబ్దిదారులు లక్కిరెడ్డి లక్ష్మి, స్వరూప, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్యపానం వల్ల కలిగే నష్టాలపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో గడ్డిపల్లి కెవికెలో శిక్షణ పొందుతున్న సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినులు శుక్రవారం నాటక రూపంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మద్యపానం ద్వారా ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా ప్రాణనష్టం కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మద్యపానం వల్ల ఎంతో మంది వాళ్ళ ఆత్మీయులను కోల్పోతారని, ఎన్నో కుటుంబాలు ఇంటి పెద్దలను కోల్పోయి రోడ్డున పడతారని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు దీపికరెడ్డి, శివాని, భాగ్యశ్రీ, శార్వాణి, పుష్ప, వేష్ణవి, దివ్య, మానోజ్ఞ, శ్వేత మరియు గ్రామప్రజలు ఆర్తి శ్రీనివాస్, విజయలక్ష్మి, కవిత, రామనర్సమ్మ, రవీందర్, జానకమ్మ, సుజాత, రూప, అర్చన తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న వినయ్‌రెడ్డి

అరవింద్ కుమార్‌కు 20 వేల ఆర్థిక సాయం

ఉన్నత చదువుకు ఆర్థిక భరోసా

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన బొల్లంపల్లి వెంకన్న కుమారుడు అరవిందు కుమార్‌కు విజయవాడలోని తక్షశిల ఐఏఎస్ అకాడమిలో సివిల్ కోచింగ్ కోసం సీటు లభించింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో కోచింగ్‌కు వెళ్లలేదు. ఈ విషయం తెలుసుకొని అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా యువజన నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి శుక్రవారం అరవిందు కుమార్‌కు 20, వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. దీంతో అరవింద్ కోచింగ్‌కు వెళ్ళుటకు అవకాశం లభించింది. ఈ కార్యక్రమంలో లక్షయ్య, మునినాయక్ జంపాల శ్రీనివాస్, రామయ్య, చుండూరు శ్రీనివాస్, షేక్ పేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన చౌగొని సరిత క్రిమిసంహారక మందు సేవించి ప్రమాద వశాత్తు మరణించడంతో మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ హాస్పిటల్‌లో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నీటి సంపులో పడి పాప మృతి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని చిరుమర్తి గ్రామంలో శుక్రవారం విషాదకరమైన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కృష్ణ నాగలక్ష్మి దంపతుల కుమార్తె మానస (ఒకటిన్నర సంవత్సరం) బాలిక ఇంటి వద్ద సాయంత్రం తల్లిదండ్రులు పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో పాప ఆడుకుంటూ సంపులో పడి ఉండటాన్ని చుట్టుపక్కల పిల్లలు గమనించి వారి తల్లిదండ్రులకు తెలియపరచగా సంపులో నుండి బాలికను బయటికి తీశారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో వారి కుటుంబం అంతా శోకసంద్రంలో మునిగారు.

మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్, క్రీడల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, మండల వ్యాయామ ఉపాధ్యాయులు ,వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : గ్రామీణ క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు.శుక్రవారం తుంగతుర్తి మండలపరిధిలోని బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు క్రీడల చైర్మెన్ కొండగడుపుల యాకయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, మేరీ మదర్ పాఠశాల మేనేజర్ సిస్టర్ అలేసియా,పీఈటీలు సుభాషిని, కలమ్మ శ్రీనివాస్, జ్యోతి ,మహేందర్,మహేష్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ తాటిపాముల గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాములలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుని కొండవేని అంజిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గుండెపురి ఎంపీటీసీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్,ఎన్ఎస్‌యూ ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి బాకీ సజన్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందెలరవి, బాకీదయాకర్, బోన్ల వంశీ,వార్డ్ సభ్యులు బాకీ రమేష్, చెవిటి కిష్టయ్య , చెవిటి సైదులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.